**కావలెను**

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు జిల్లా ఇన్‌చార్జ్‌లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028

పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886



ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199

# పలనాడు జ్యోతి

అక్షరమే ఆయుధంగా...

తెలుగు దినపత్రిక



**కావలెను**

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028

పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886



సంపుటి : 02 సంచిక :132 ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు, శనివారం.05.04.2025 పేజీలు :8, వెల : రూ.4


## అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ - ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి: చంద్రబాబు



అమరావతి, పలనాడు జ్యోతి : రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 100 పడకల నుంచి 300 పడకల సామర్థ్యంతో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు స్థాపించేలా కార్యాచరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మొత్తం 175 నియోజకవర్గాలకు గాను 100 పడకలకు పైగా సామర్థ్యం ఉన్న ఆస్పత్రులు ఇప్పటికే 70 వరకు ఉన్నాయని, మిగిలిన 105 నియోజకవర్గాల్లో మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్ నిర్మాణం జరిగేలా త్వరితిగతిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.

గేట్స్ ఫౌండేషన్ సహకారంతో: పీపీపీ పద్ధతిలో ఆస్పత్రులు నిర్మించి, నిర్వహించేలా ఆలోచన చేయాలని, ఇందుకోసం ముందుకొచ్చే సంస్థలకు పరిశ్రమల తరహాలోనే సబ్సిడీలు ఇచ్చే విధానం రూపొందించాలని చెప్పారు. సచివాలయంలో ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి, రాష్ట్రంలో వైద్యసేవల్ని మరింత విస్తృత పరచాలని చెప్పారు. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ దేశాలన్నీ వైద్యం కోసం అమరావతి వచ్చేలా అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని చెప్పారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్రంలో అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అధికారులకు చెప్పారు.

పీహెచ్‌సీ, సీహెచ్‌సీ స్థాయిలో వైద్యులు అందుబాటులో లేని సమయంలో రోగులకు వర్చువల్ విధానంలో ప్రాథమిక సేవలు అందేలా చూడాలన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రక్రియపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. రూ.32.5 కోట్లతో 25 డ్రగ్ డీఎడిక్షన్ సెంటర్లను బలోపేతం చేయడంతో పాటు, కొత్తగా మరో 13 డ్రగ్ డీఎడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సమావేశంలో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఏజెన్సీ ఏరియాలోని పీహెచ్‌సీల్లో వైద్య ఖాళీల భర్తీ, విజయనగరంలో కొత్తగా 8 డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు, ఎన్టీఆర్, విజయనగరం, బాపట్ల జిల్లాల్లో డయాలసిస్ మెషిన్లు పెంచడం, కొవ్వూరు-నిడదవోలు సీహెచ్‌సీలను అప్‌గ్రేడ్ చేయడం తదితర అంశాలపైన మార్గదర్శకాలు జారీ చేశారు.

కుప్పంలో అమలు చేస్తున్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అభివృద్ధి చేసిన వినూత్న ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం డిజిటల్ నెర్వ్ సెంటర్ పురోగతి గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించి ఆరోగ్య సంరక్షణ అందించడానికి డిజిటల్ నెర్వ్ సెంటర్ దోహదపడుతుందన్నారు దేశంలోనే అత్యధికంగా 4.47 కోట్ల (88 శాతం) మందికి రాష్ట్రంలో అభా కార్డులు జారీ అయ్యాయనీ అధికారులు తెలిపారు.

## ట్రంప్‌నకు చైనా స్ట్రాంగ్ కౌంటర్- అమెరికా ఉత్పత్తులపై 34% టారిఫ్స్ విధింపు !



చైనా,పలనాడు జ్యోతి : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధం తీవ్రమవుతోంది. అమెరికా నుంచి తమ దేశంలోకి దిగుమతయ్యే అన్ని వస్తువులపైనా 34 శాతం సుంకాలు విధిస్తామని చైనా ప్రకటించింది. ఈనెల 10 నుంచి నూతన టారిఫ్‌లు అమల్లోకి వస్తాయని తెలిపింది. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో వినియోగించే ఏడు కీలక ఖనిజాల దిగుమతులపైనా చైనా వాణిజ్య శాఖ నియంత్రణలు విధించింది. అటు అమెరికా విధించిన ప్రతీకార సుంకాలపై ప్రపంచ వాణిజ్య సంస్థలో చైనా ప్రభుత్వం వ్యాజ్యం దాఖలు చేసింది. చైనా నుంచి అమెరికాలోకి దిగుమతయ్యే వస్తువులపై ట్రంప్ 34 శాతం సుంకాలు విధించడంతో తాజాగా డ్రాగన్ అదే స్థాయిలో సుంకాలను వడ్డించింది.

చైనా-అమెరికా మిలిటరీ చర్చలు

ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక, మొదటిసారి చైనా-అమెరికా మధ్య మిలిటరీ చర్చలు జరిగాయి. చైనాలోని షాంఘై నగరం వేదికగా ఈ ఇరుదేశాలు సైనిక భద్రతపై చర్చలు జరిపాయి. ఈ విషయాన్ని పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవీ సహా, అమెరికా సైనిక ప్రధాన కార్యాలయమైన పెంటగాన్ కూడా దీనిని ధ్రువీకరించాయి. ఇవి వర్కింగ్ లెవల్‌లో జరిగిన చర్చలుగా పెంటగాన్ పేర్కొంది. ఈ చర్చలకు అమెరికా ఇండో-పసిఫిక్ కమాండ్, కోస్ట్‌గార్డ్ నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

ట్రేడ్ వార్ జరుగుతున్నా!!

అమెరికా-చైనా మధ్య సెమీకండెక్టర్, పెట్టుబడులు, టారిఫ్‌లపై తీవ్ర స్థాయిలో విభేదాలున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మిలిటరీ అధికారులు భేటీ కావడం గమనార్హం. ఓ వైపు అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ తొలిసారి ఆసియా పర్యటనకు వెళ్లి, ఇండో-పసిఫిక్‌లో చైనా బలపడకుండా మిత్ర దేశాలతో చర్చలు జరిపారు. అదే సమయంలో చైనా ఈ సమావేశం నిర్వహించడం విశేషం. ట్రంప్ వాణిజ్య యుద్ధం మొదలుపెట్టిన నేపథ్యంలో హెగ్సే పర్యటన ఆసియాలో అమెరికా సైనిక మోహరింపులకు సంకేతంగా నిలిచింది. తైవాన్ జలసంధి సహా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో దూకుడును కట్టడి చేయడానికి అమెరికా సిద్ధంగా ఉందని జపాన్ పర్యటనలో ఆయన పేర్కొన్నారు. ఇటీవల చైనా నౌకాదళం ఇండో-పసిఫిక్‌లో యుద్ధ విన్యాసాలు నిర్వహించింది. అలాగే ఫిబ్రవరిలో ఆస్ట్రేలియా తీరం సమీపంలోని అంతర్జాతీయ జలాల్లో లైవ్ ఫైర్ డ్రిల్స్ చేపట్టింది. ఈ చర్యలతో ఇండో-పసిఫిక్ రక్షణపై ట్రంప్ కార్యవర్గం ఏ మేరకు కట్టుబడి ఉందో పరీక్షించినట్లైంది. ఇక రెండ్రోజుల క్రితమే తైవాన్ జలసంధిలో చైనా యుద్ధ విన్యాసాలను ముగించింది.

## ఏపీ సచివాలయంలో అగ్నిప్రమాదం - పరిశీలించిన చంద్రబాబు




అమరావతి, పలనాడు జ్యోతి : సచివాలయంలోని రెండో బ్లాక్?లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. యూపీఎస్ బ్యాటరీలు ఉంచిన ప్రాంతంలో మంటలు చెలరేగటంతో ప్రమాదాన్ని గుర్తించిన ఎస్పీఎఫ్ సిబ్బంది, అగ్నిమాపక శాఖ సహాయంతో ఈ మంటల్ని ఆర్పివేశారు. అప్పటికే 60కి పైగా లెడ్ యాసిడ్ బ్యాటరీలు, రెండు ఏసీలు మంటల కారణంగా కాలిపోయాయి. అగ్ని ప్రమాదం జరిగిన స్థలాన్ని యూపీఎస్ బ్యాటరీలు ఉంచిన ప్రాంతాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సీఎస్ విజయానంద్ తదితరులు పరిశీలించారు. ఈ ఘటనపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

సచివాలయంలోని కీలకమైన విభాగాలు ఉండే రెండో బ్లాక్?లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. యూపీఎస్ బ్యాటరీలు ఉండే ప్రాంతంలో మంటలు చెలరేగటంతో 60కి పైగా బ్యాటరీలు, రెండు ఏసీలు కాలిపోయాయి. ఈ తెల్లవారు ఝామున 6 గంటల సమయంలో మంటల్ని గుర్తించిన ఎస్పీ ఎఫ్ సిబ్బంది అగ్నిమాపక శాఖ సహాయంతో మంటల్ని ఆర్పివేశారు. అయితే సచివాలయం నిర్మాణం తర్వాత తొలిసారిగా అగ్నిప్రమాదం సంభవించటంతో ఈ ఘటన తీవ్రతను పెంచింది. దీంతోపాటు అత్యంత కీలక విభాగాలైన ఆర్థికశాఖ, హోంశాఖలు కూడా రెండో బ్లాక్ లోనే ఉండటంతో అగ్ని ప్రమాద ఘటన సంచలనంగా మారింది.

పరిశీలించిన సీఎం చంద్రబాబు : రెండో బ్లాక్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో పాటు మంత్రులు, అనిత పయ్యావుల, దుర్గేష్, నాదెండ్ల మనోహర్ల కార్యాలయాలు కూడా ఉండటంతో ఈ అగ్ని ప్రమాద ఘటనపై ప్రభుత్వం విచారణ చేపట్టింది. సచివాలయంలో అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సీఎం చంద్రబాబు నాయుడు కూడా పరిశీలించారు. హోం మంత్రి అనిత, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్త తదితరులు సీఎంకు ఘటన జరిగిన తీరును వివరించారు. అగ్నిప్రమాదం ఎలా జరిగిందీ, ఏ సమయంలో చోటు చేసుకుందన్న వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రతిచోటా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రమాదానికి గల కారణాలు తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు.

అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్ బృందం ఎన్ని గంటలకు వచ్చిందని అడిగారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు అవసరమైన ఆధారాలను సేకరించిన విషయాన్ని కూడా సీఎం ఆరా తీశారు. సచివాలయంలో అన్ని చోట్లా భద్రతా ప్రమాణాలన్నీ పాటిస్తున్నారా లేదా అన్నది ఆడిట్ చేయాలని సూచించారు. అనంతరం మొదటి బ్లాక్‌లోని బ్యాటరీ రూమ్‌ను కూడా సీఎం పరిశీలించారు. ఈ తరహాలోనే రెండో బ్లాక్ లో ఉన్న బ్యాటరీ గ్యాలరీలో అగ్నిప్రమాదం జరిగినట్టు సీఎంకు సీఎస్ వివరించారు.

అగ్నిప్రమాదంపై హోంమంత్రి ఆరా : సచివాలయంలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై విచారణకు ఆదేశించినట్టు హోంమంత్రి అనిత ప్రకటించారు. ఉదయం 6.30 గంటల సమయంలో రెండో బ్లాక్ లోని బ్యాటరీల నుంచి పొగలు రావడాన్ని ఎస్పీఎఫ్ సిబ్బంది గమనించి ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారన్నారు. కేవలం 10 నిమిషాలలోపే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారన్నారు. జీఏడీ, సీఆర్డీఏ శాఖల అధికారులు షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి కారణమని ప్రాథమిక అంచనాకు వచ్చారని పేర్కొన్నారు. ఫోరెన్సిక్ నివేదిక వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు.

పోలీస్ స్టేషన్లో కేసు నమోదు : మరోవైపు ఈ ప్రమాద ఘటనకు సంబంధించి సచివాలయంలో పని చేస్తున్న ఎస్పీఎఫ్ సిబ్బంది ఇచ్చిన వివరాల మేరకు తూళ్లూరు పీఎస్లో కేసు నమోదు చేశారు. అటు ఈ ఘటనలో కుట్రకోణం ఏమైనా ఉందా అనే అంశంపైనా విచారణ చేసేందుకు వీలుగా ఫోరెన్సిక్ సిబ్బంది ఘటనాస్థలి వద్ద ఆధారాలను సేకరించారు. యూపీఎస్ లెడ్ ఆసిడ్ బ్యాటరీల నుంచి వివిధ నమూనాలను సేకరించారు. అయితే యూపీఎస్ బ్యాటరీ రూమ్లో ఫైర్ అలారం లేకపోవటంపై హోం మంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర పాలనలో కీలకమైన సచివాలయంలో అన్ని బ్లాక్లలోనూ ఫైర్ అలారంలను తనిఖీ చేయాల్సిందిగా మంత్రి ఆదేశించారు. సచివాలయంలో ఫైర్ ఆడిట్ చేయనున్నట్టు మంత్రి ప్రకటించారు. మరోవైపు ముఖ్యమంత్రి కూడా సచివాలయంలో చెత్తనంతా 24 గంటల్లో శుభ్రం చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.

## దేవుని ఆస్తి దోచుకోవడం దేశ ద్రోహం కంటే ఎక్కువ..




అమరావతి, పలనాడు జ్యోతి : వక్ఫ్ సవరణ బిల్లు పార్లమెంటు ఉభయ సభల ద్వారా ఆమోదం పొందడం కేవలం పార్లమెంటరీ విజయం కంటే ఎక్కువ ప్రతిబింబిస్తోందని ఇది న్యాయం, పారదర్శకత, జవాబుదారీతనం వైపు ఒక చారిత్రాత్మక అడుగు అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో.. ఎన్డీయే పరిపాలన దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి తన నిబద్ధతను మరోసారి నిరూపించుకుందన్నారు. సంవత్సరాలుగా, వక్ఫ్ బోర్డుల కార్యకలాపాల గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయన్నారు. వక్ఫ్ బోర్డు నవాళ్లను పరిష్కరించడం, పారదర్శకతను పెంచడం, వక్ఫ్ ప్రయోజనాలు పేద ముస్లింలకు చేరేలా చూడటం, ముస్లిం మహిళలకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించడం వైపు ఈ సవరణ ఒక ముఖ్యమైన అడుగు అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

ఈ బిల్లుపై ఏకపక్ష నిర్ణయం కాకుండా, ఈ బిల్లును లోక్‌సభలో దాదాపు 12 గంటలు, అలాగే రాజ్యసభలో దాదాపు 14 గంటలు పూర్తిగా చర్చలు జరిగాయని, ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రతి ఆందోళనను పరిష్కరించారని, ప్రతి ప్రశ్నకు సమాధానం ఇచ్చారని పవన్ కల్యాణ్ అన్నారు. బాధ్యతాయుతమైన, రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వం ఇలా పనిచేస్తుందని వ్యాఖ్యానించారు. ఈ ముఖ్యమైన బిల్లును ప్రవేశపెట్టడంలో.. మార్గనిర్దేశం చేయడంలో నాయకత్వం వహించినందుకు పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల సంక్షేమ మంత్రి కిరణ్ రిజిజు, హోం మంత్రి అమిత్ షా.. రాజ్యసభలో ఎన్డీయే నాయకుడు జేపీ నడ్డాలకు తాను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ సంస్కరణకు మద్దతు ఇచ్చిన ప్రతి ఎంపీకి, అలాగే వారి మద్దతుకు ముస్లిం సమాజానికి కూడా తాను కృతజ్ఞతలు తెలియజేసినట్లు చెప్పారు.

తాను 2008-2009 చట్టం చెప్పినట్లుగా, దేవుని ఆస్తి దోచుకోవడం కేవలం దేశ ద్రోహం కంటే ఎక్కువని.. ఇది దేవుడికి ద్రోహమని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. కొత్త 'ఉమీద్' చట్టం కేవలం చట్టం కంటే ఎక్కువని.. ఇది ఒక నైతిక వైఖరి అని అన్నారు. ఇది పవిత్ర ఆస్తులను రక్షించడం, వక్ఫ్ బోర్డును బలోపేతం చేయడం, న్యాయమని, న్యాయానికి ఎన్డీయే ప్రభుత్వం నిబద్ధతను ప్రదర్శించడం గొప్ప విషయమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

కాగా వక్ఫ్ సవరణ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. సుదీర్ఘ చర్చ అనంతరం గురువారం అర్ధరాత్రి దాటాక సభ మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపింది. ఈ బిల్లును బుధవారం అర్ధరాత్రి దాటాక లోక్‌సభ ఆమోదించిన సంగతి తెలిసిందే. లోక్‌సభలో 288-232 ఓట్లతో బిల్లుకు ఆమోదం లభించింది. వక్ఫ్ సవరణ బిల్లు(యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియన్సీ అండ్ డెవలప్‌మెంట్ (యూఎంఈఈడీ-ఉమీద్)'కు లోక్‌సభ ఆమోదం తెలపడంతో కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వక్ఫ్ సవరణ బిల్లును చట్టవిరుద్ధమైనదిగా పేర్కొన్న ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బిల్లులో ముస్లిమేతరుల ప్రమేయం ఎంత మాత్రం లేదని స్పష్టం చేశారు. ముస్లింల హక్కులను హరిస్తామన్న ప్రతిపక్షాల ఆరోపణలనూ ఖండించారు. ముస్లింల్లోని అన్ని తెగల వారి హక్కులను పరిరక్షించేందుకే ఈ బిల్లును తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ బిల్లుతో వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. "బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేముందు మేం రాష్ట్ర ప్రభుత్వాలు, మైనారిటీ కమిషన్లు, వక్ఫ్ బోర్డులతో సంప్రదింపులు జరిపాం. బిల్లు పరిశీలనకు జేపీసీని ఏర్పాటు చేశాం. సుదీర్ఘ చర్చ అనంతరం లోక్‌సభ ఈ బిల్లును ఆమోదించింది" అని రిజిజు చెప్పారు. ప్రస్తుతం దేశంలో 8.72 లక్షల వక్ఫ్ ఆస్తు లు ఉన్నాయన్నారు. 2006లో 4.9 లక్షల వక్ఫ్ ఆస్తు ల ద్వారా రూ.12 వేల కోట్ల ఆదాయం వస్తుందని సచార్ కమిటీ అంచనా వేసిందని, అంటే ప్రస్తుతం ఆయా ఆస్తుల ద్వారా ఎంత ఆదాయం వస్తుందో ఊహించుకోవచ్చని తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల నిర్వహణలో లోపాలను, దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకే ఈ సవరణ బిల్లును తెచ్చినట్లు చెప్పారు. కొన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని, వక్ఫ్ ఆస్తులన్నీ ముస్లింలకు మాత్రమే చెందుతాయని స్పష్టంచేశారు. ఈ బిల్లుపై దేశవ్యాప్తంగా 284 సంస్థలు తమ అభిప్రాయాలను తెలిపాయని, కోటి మందికి పైగా ప్రజలు వినతిపత్రాలు అందించారని వెల్లడించారు. అందరితో సంప్రదింపులు జరిపిన తర్వాతే మైనారిటీ వ్యవహారాల శాఖ ఈ సవరణ బిల్లును రూపొందించిందని రిజిజు స్పష్టం చేశారు. సభ్యులందరూ బిల్లుకు మద్దతు తెలుపుతారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ సభ్యుడు సయ్యద్ నజీర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విద్వేషాలు రెచ్చగొట్టి, మతపరమైన ఏకీకరణ కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అబద్ధాల ఆధారం గా సవరణ బిల్లును రూపొందించారని, ఆరు నెలలుగా బీజేపీ వక్ఫ్ బిల్లుపై దుష్ప్రచారం చేసిందని ధ్వజమెత్తారు.

## ఆస్తులు కాజేసిన మేనమామగా జగన్ చరిత్రకెక్కుతారు: వైఎస్ షర్మిల




అమరావతి, పలనాడు జ్యోతి : సరస్వతి పవర్ షేర్ల ఎంవోయూపై వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్వయంగా సంతకం చేశారని కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఇప్పటి వరకు ఒక్క ఆస్తి కూడా జగన్ తనకు ఇవ్వలేదని చెప్పారు. విజయమ్మకు సరస్వతి పవర్ షేర్లను జగన్ గిఫ్ట్‌డీడ్ కింద ఇచ్చారని మళ్లీ ఆ ఇచ్చిన షేర్లను తనకే కావాలని జగన్ కోర్టుకు వెళ్లడం ఎంతవరకు న్యాయమని షర్మిల అన్నారు.

జగన్ స్వయంగా తల్లినే మోసం చేస్తున్నారని షర్మిల మండిపడ్డారు. తల్లిపై కేసు వేసిన కుమారుడిగా మేనల్లుడు, మేనకోడలి ఆస్తులు కాజేసిన మేనమామగా జగన్ చరిత్రలో మిగిలిపోతారని అన్నారు. జగన్‌కు విశ్వసనీయత ఉందో లేదో వైఎస్సార్సీపీలో ఉన్న వారే ఆలోచించాలని వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. అలానే పోలవరం ప్రాజెక్టును పూర్తిస్థాయి నీటిమట్టం మేరకు నిర్మించాలని షర్మిల డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం 42 మీటర్లకే నీటిని నిలబెడతామని చెబుతుందన్న షర్మిల. అలా కాకుండా పూర్తిస్థాయిలో నీటిని నిలబెట్టాలని కోరారు. ఆ మేరకు ప్రాజెక్టును నిర్మించాలని కోరారు.

సరస్వతి పవర్ షేర్ల ఎంవోయూపై జగన్ స్వయంగా సంతకం పెట్టారు. ఇప్పటివరకు ఒక్క ఆస్తి కూడా జగన్ నాకు ఇవ్వలేదు. విజయమ్మకు సరస్వతి పవర్ షేర్లను జగన్ గిఫ్ట్‌డీడ్ ఇచ్చారు. ఇచ్చిన షేర్లు మళ్లీ తనకే కావాలని జగన్ కోర్టుకు వెళ్లారు. స్వయంగా తల్లినే జగన్ మోసం చేస్తున్నారు. తల్లిపై కేసు వేసిన కొడుకుగా జగన్ చరిత్రలో మిగిలిపోతారు. మేనల్లుడి, మేనకోడలి ఆస్తులు కాజేసిన మేనమామగా జగన్ మిగిలిపోతారు. జగన్‌కు విశ్వసనీయత ఉందో లేదో వైఎస్సార్సీపీ వారే ఆలోచించాలి.- వైఎస్ షర్మిల, కాంగ్రెస్ అధ్యక్షురాలు

పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
RNI. No. APTEL/2023/86199
శనివారం.05.04.2025

# ఫార్మాసిస్ట్ నాగాంజలి ఆత్మహత్యపై పవన్ రియాక్షన్



అమరావతి, పలనాడు జ్యోతి : ఫార్మాసిస్ట్ నాగాంజలి ఆత్మహత్య ఘటనపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరమన్నారు. బాధిత విద్యార్థిని కుటుంబానికి కూటమి ప్రభుత్వ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆత్మహత్యకు కారకుడిపై చట్ట ప్రకారం చర్యలుంటాయన్నారు. రాజమండ్రిలో ఫార్మసీ విద్యార్థిని నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరమని.. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నట్లు తెలిపారు. కిమ్స్ ఆసుపత్రిలో ఇంటర్న్‌గా ఉన్న నాగాంజలి తన సూసైడ్ నోట్‌లో కారకుడిగా పేర్కొన్న ఆసుపత్రి ఏజీఎం డా.దువ్వాడ దీపక్‌ను ఇప్పటికే అరెస్టు చేసినట్లు పోలీసులు తెలియచేశారన్నారు. కచ్చితంగా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. విద్యార్థినులు, యువతుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఇటువంటి ఘటనలు చోటు చేసుకున్నప్పుడు పోలీసు శాఖ కూడా మరింత పకడ్బందీగా చర్యలు చేపట్టడంతో పాటు బాధిత వర్గం ఆవేదనను, భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. తోటి విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడితే విద్యార్థులు ఆందోళనకు లోనవుతారని తెలిపారు. కోల్‌కతాలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో చోటు చేసుకున్న అత్యాచార, హత్య ఘటన సమయంలో మెడికోలు ఆందోళనలు చేయడాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు, యువతులకు భరోసా, ధైర్యం కల్పించాల్సిన బాధ్యత పోలీసులు తీసుకోవాలని సూచించారు. రాజమండ్రి ఘటన నేపథ్యంలో అనుసరించాల్సిన జాగ్రత్తలు, చర్యల గురించి హోంశాఖ మంత్రి అనిత, డీజీపీకి తెలియజేయనున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్ - గంటల వ్యవధిలోనే పతనమైన రొయ్యల ధరలు



అమరావతి, పలనాడు జ్యోతి : ఓ పక్క వ్యాధులు, మరోపక్క ధరల పతనం, పెట్టుబడి ఖర్చులతో కష్టాల్లో ఉన్న ఆక్వా రంగానికి తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం మింగుడు పడటం లేదు. భారత్ నుంచి దిగుమతి అయ్యే రొయ్యలపై అమెరికాలో విదేశీ సుంకం పెంచడంతో, గంటల వ్యవధిలోనే ఆయా కౌంట్లను బట్టి రొయ్యల ధరలు పతనమయ్యాయి. గోదావరి జిల్లాలో కిలో ధర గరిష్ఠంగా రూ.40 వరకు పడిపోయింది.

ఆక్వా ఉత్పత్తులపై ప్రభావం : భారత్ నుంచి విదేశాలకు ఎగుమతి అవుతున్న మాంస ఉత్పత్తుల్లో రొయ్యలది మూడో స్థానం. ఏపీలో ఉమ్మడి పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాల నుంచే సింహభాగం ఆక్వా ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. జిల్లాలో 1.20 లక్షల ఎకరాల్లో రొయ్యలు సాగు చేస్తున్నారు. ఏటా ఉత్పత్తి 4 లక్షల టన్నులు కాగా, 3.5 లక్షల టన్నుల వరకు విదేశాలకు పంపిస్తున్నారు. మొత్తంగా రూ.18 వేల కోట్ల వ్యాపారంలో విదేశీ లావాదేవీల వాటే అధికం. ట్రంప్ విధించిన ప్రతీకార సుంకాలు బుధవారం నుంచి అమల్లోకి రావడంతో ఆ ప్రభావం ఇక్కడి ఆక్వా ఉత్పత్తులపై పడింది.

కిలోకు రూ.30-40 వరకు తగ్గింపు : బుధవారం 100 కౌంట్ రొయ్య ధర కిలో రూ.240 ఉండగా, గురువారం రూ.200కి తగ్గిపోయింది. సాధారణంగా 40, 30, 20 కౌంట్లు ఉండే రొయ్యలు మాత్రమే అమెరికాకు ఎగుమతి చేస్తారు. అయితే, ప్రతీకార సుంకాన్ని సాకుగా చూపించి అన్ని కౌంట్లపై గరిష్ఠంగా కిలోకు రూ.30-40 వరకు తగ్గించారు. కొన్నిచోట్ల కొనుగోళ్లు లేవని, ట్రేడర్లు ముందుకు రాలేదని రైతులు వాపోయారు. సాగుదారులపైనే కాదు, ఆక్వా రంగంపై ఆధారపడ్డ కూలీల ఉపాధికి కూడా ఇది దెబ్బేనని ట్రేడర్లు చెబుతున్నారు.

50 శాతానికి చేరిక: కొత్త సుంకాలు అమలులోకి వస్తే రూ.లక్ష విలువ చేసే రొయ్యలు అమెరికాకు ఎగుమతి చేయాలంటే రూ.26 వేలు పన్ను కట్టాలి. రవాణా, ప్యాకింగ్ ఇతర ఖర్చులతో కలిపి 50 శాతానికి చేరుతుంది. ఈ మేరకు రొయ్యల ధరలు తగ్గి ఆ భారం రైతులపై పడనుంది.

సమావేశంలో నిర్ణయం తర్వాతే: రొయ్యల కొనుగోలుపై అమెరికా సుంకాలపై రాష్ట్రంలో రొయ్యల ఎగుమతిదారులు సమావేశం నిర్వహించి అమెరికా విధించిన సుంకాల ప్రభావం ఏ మేర ఉంటుంది? వాటి వల్ల ఎంత ధక తగ్గించాలి? ఏ విధంగా కొనుగోలు చేయాలి? అనే అంశాలు చర్చించి ధరలు నిర్ణయించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఉత్పత్తులు తీసుకుంటాం గాని, ధరలు మాత్రం సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఉంటాయని డీలర్లు చెబుతున్నారు. గత్యంతరం లేని పక్షంలో రైతులు వారి షరతులకు లోబడే పట్టుబడులు చేస్తున్నారు.

'అమెరికా దిగుమతి సుంకాలు పెంచిన విషయం ప్రస్తుతం మా దృష్టికి రాలేదు. దీనిపై కేంద్ర స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఒక వేళ దిగుమతి సుంకాలు పెంచితే కచ్చితంగా దాని ప్రభావం ఇక్కడి కొనుగోళ్లపై పడుతుంది. దీనిని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్తాం." -వర్ధన్, జిల్లా మత్స్యశాఖ ఇన్‌ఛార్జి అధికారి

# "వక్ఫ్ బిల్లు"పై సభలో రాహుల్ గాంధీ మౌనం.. ప్రియాంకా గైర్హాజరు.. ఎందుకు..?



న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఎట్టకేలకు "వక్ఫ్ సవరణ బిల్లు-2025"ని నెగ్గించుకుంది. పార్లమెంట్‌లోని ఉభయసభల్లో మెజారిటీ సభ్యులు దీనికి ఆమోదం తెలిపారు. కాంగ్రెస్ సహా సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, ఆప్, డీఎంకే, వామపక్షాలు, ఎంఐఎం వంటి పార్టీలు మాత్రం బిల్లును తీవ్రంగా వ్యతిరేకించాయి. ఆయా పార్టీల ఎంపీలు బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేశారు. ప్రస్తుతం బిల్లు, రాష్ట్రపతి ఆమోదం తర్వాత చట్టంగా మారబోతోంది. పలువురు కాంగ్రెస్ ఎంపీలు ఈ బిల్లుపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

రాహుల్ మౌనం, ప్రియాంకా గైర్హాజరు..

అయితే, సభ బయట వక్ఫ్ బిల్లును తీవ్రంగా ఖండించిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సభలో మాత్రం చర్చ సందర్భంగా మాట్లాడకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అత్యంత ప్రతిష్టాత్మక బిల్లుపై కాంగ్రెస్ భావిభారత ప్రధాని అభ్యర్థిగా చూస్తున్న వ్యక్తి మాట్లాడకపోవడం విస్మయాన్ని కలిగిస్తుంది. అంతకు కొన్ని రోజుల ముందు తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని రాహుల్ గాంధీ స్పీకర్‌పై ఆరోపణలు కురిపించారు. లోక్‌సభలో 12 గంటల పాటు సాగిన చర్చలో మాత్రం రాహుల్ గాంధీ తన వైఖరిని వినిపించలేదు.

కాంగ్రెస్ వక్ఫ్ బిల్లు ముస్లింలకు అన్యాయం చేస్తుందని ఆరోపిస్తుంది, వారి హక్కుల్ని హరిస్తుందని విమర్శిస్తుంది. అయితే, రాహుల్ గాంధీతో పాటు ఆ పార్టీ ఎంపీలు కూడా ఎలా హరిస్తుంది, నష్టం చేస్తుందనే విషయాన్ని సభ ద్వారా ప్రజలకు చెప్పలేకపోవడం గమనార్హం. దీనికి తోడు వయనాడ్ ఎంపీ ప్రియాంకా గాంధీ సభకు రాకపోవడంపై పలు ముస్లిం సంస్థలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అత్యంత కీలకమైన బిల్లు సభలోకి వస్తున్నప్పుడు గైర్హాజరు కావడం ఏంటని ప్రశ్నిస్తున్నాయి.

కేరళలో ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్(ఐయూఎంఎల్) అనుకూల మలయాళ పత్రిక సుప్రభాతంలో వచ్చిన సంపాదకీయం.. బాబ్రీ సంఘటన తర్వాత ముస్లింలపై జరిగిన అతిపెద్ద దాడుల్లో ఒకటిగా అభివర్ణించింది. ప్రియాంకా గాంధీ ఎందుకు చర్చకు రాలేదని ప్రశ్నించింది. దేశ ఐక్యతను విచ్ఛిన్నం చేసే బిల్లుపై రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించింది. ఆర్ఎస్ఎస్ , బీజేపీ ముస్లింలను లక్ష్యంగా చేసుకుందని సంపాదకీయం ఆరోపించింది.

వ్యూహం ఏమిటి..?


ఈ బిల్లుపై బయటకు వ్యతిరేకిస్తున్నట్లు కాంగ్రెస్ ప్రకటించింది. అయితే, సభలో మాత్రం అనుకున్న రీతిలో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఎండగట్ట లేకపోయింది. కాంగ్రెస్ సభ్యులు ప్రతీసారి మైనారిటీలకు అన్యాయం అని చెప్పారే తప్పితే, ఎలా అన్యాయం చేస్తుందనే విషయాన్ని సభ ముందు ఉంచలేకపోవడం గమనార్హం. నిజానికి రాహుల్ గాంధీ మౌనంగా ఉండటానికి కారణం.. హిందూ ఓటర్లు మద్దతు కావచ్చు. 2014కు ముందు కాంగ్రెస్‌కి ఉన్న అనుకూల పరిస్థితులు ఇప్పుడు దేశంలో లేవు. ప్రతీ ఎన్నికలు ఏదైనా ఓడిపోవడమే కాంగ్రెస్ వంతు అవుతోంది. హిందూ ఓటర్ల మద్దతు తగ్గిపోతోంది. వరసగా బీహార్, పశ్చిమ బెంగాల్, గుజరాత్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల ఎన్నికలు రాబోతున్నాయి. అయితే, ఈ ఎన్నికల్లో సత్తా చాటాలంటే హిందూ ఓట్లు కూడా కీలకమే. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీ వక్ఫ్ బిల్లుపై పెద్దగా మాట్లాడలేదని తెలుస్తోంది. వక్ఫ్ బిల్లును గట్టిగా వ్యతిరేకిస్తే, ఎన్నికల్లో హిందూ ఓట్లు కోల్పోయే ప్రమాదం ఉందని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే, ఓ సెక్షన్ ఓటర్లు కాంగ్రెస్‌ని ప్రో-ముస్లింగా భావిస్తున్నారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని రాహుల్ గాంధీ మౌనంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు రాహుల్ గాంధీ సభలో ఒక వేళ వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ మాట్లాడితే దానిని తెగ వైరల్ చేసేందుకు బీజేపీ అనుకూల మీడియా, సోషల్ మీడియా సిద్ధంగా ఉండటం కూడా మరో కారణం కావచ్చు.

# ఏపీలో నామినేటెడ్ పదవుల పండగ



అమరావతి, పలనాడు జ్యోతి : ఏపీలో నామినేటెడ్ పదవుల కేటాయింపు కొనసాగుతోంది. అందులోభాగంగా 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల పేర్లను ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. ఈ ఏఎంసీ ఛైర్మన్ పదవుల్లో 31 టీడీపీ, 6 జనసేన, 1 బీజేపీ నేతలకు కేటాయించింది ప్రభుత్వం. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మన్లను ప్రకటిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. అందుకోసం కసరత్తు జరుగుతోందని పేర్కొంది.

# ట్రాఫిక్ క్లియర్! ఫ్లై ఓవర్ తో తీరనున్న ఐటీ కారిడార్ కష్టాలు



హైదరాబాద్, పలనాడు జ్యోతి : ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాంతంలో అతి పెద్ద ఫ్లై ఓవర్ నిర్మించేందుకు సిద్ధమైంది. ఇది ట్రిపుల్ ఐటీ చౌరస్తా, కోకాపేట ఓఆర్ఆర్ చౌరస్తా మధ్య రానుంది. ఈ వంతెనను తెలంగాణ పారిశ్రామిక, మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) ఆధ్వర్యంలో నిర్మించనున్నారు. దీని నిర్మాణానికి సర్వే పనులు మొదలయ్యాయి. వరద వ్యవస్థ, వాహన రద్దీ, నేల స్వభావం, ఇతర పరీక్షలకు కన్సల్టెన్సీని ఆహ్వానిస్తూ టెండర్ నోటిఫికేషన్ సైతం జారీ చేసింది.

మూడు నెలల పాటు అధ్యయనం..

3 నెలల పాటు అధ్యయనం చేసి, తర్వాతి రెండున్నరేళ్లలో ఫ్లై ఓవర్‌ను అందుబాటులోకి తీసుకురావాలని టీజీఐఐసీ లక్ష్యంగా పెట్టుకుంది. వంతెన నిర్మాణ పనులు పూర్తయితే హైదరాబాద్ సిటీలో రెండో పొడవైన ఫ్లై ఓవర్‌గా నిలుస్తుంది. ట్రిపుల్ ఐటీ చౌరస్తా నుంచి కోకాపేట (జీఏఆర్ చౌరస్తా) వరకు లక్షకు పైగా వాహనాలు రోజూ రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రస్తుతం ఆరు వరుసల రహదారి మార్గం అందుబాటులో ఉన్నా, ట్రిపుల్ ఐటీ, విప్రో, ఐసీఐసీఐ, సియంట్ కూడళ్లలో వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోతున్నాయి.

మెయిన్ సెంటర్లలో స్కై వేలు..

ఈ ప్రాంతంలో ఐటీ సంస్థల పనివేళలు ఒకేలా ఉండటంతో ఉదయం, సాయంత్రం ఆయా కూడళ్ల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోతున్నాయి. వర్షం వస్తే పరిస్థితి దారుణంగా మారుతోంది. ఓఆర్ఆర్ నుంచి గచ్చిబౌలి వరకు ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ఈ నేపథ్యంలో రహదారిని అభివృద్ధి చేయాలని టీజీఐఐసీ నిర్ణయించుకుంది. రోడ్డును విస్తరించి, ఫుట్‌పాత్‌లు, కేబుల్ వైర్ల కోసం డక్ట్‌లు, కూడళ్లలో స్కై వాక్‌వేలు అందుబాటులోకి రానున్నాయి.

ఎవరికి ఉపయోగం అంటే..

నల్లగండ్ల, గోపన్‌పల్లి, గౌలిదొడ్డి ప్రాంతాల నుంచి విప్రో చౌరస్తా మీదుగా నియో పొలిస్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఐటీ సంస్థలకు వెళ్లే వాహనదారులకు. ఈ ఫ్లై ఓవర్ ఎంతో ఉపయోగంగా మారనుంది. నిజాంపేట, మియాపూర్, హఫీజ్‌పేట, కొండాపూర్, గచ్చిబౌలి, డీఎల్ఎఫ్ తదితర ప్రాంతాల నుంచి ట్రిపుల్ ఐటీ కూడలి మీదుగా నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు వెళ్లే ఐటీ ఉద్యోగులకు కూడా ట్రాఫిక్ కష్టాలు తప్పనున్నాయి. ఆయా ప్రాంతాల వారు మెయిన్ సెంటర్ల వద్ద ఆగకుండా ఫ్లై ఓవర్ మీదుగా ఆఫీసులకు ఈజీగా చేరుకోవచ్చు.

సిగ్నల్ రహిత సెంటర్‌గా ట్రిపుల్ ఐటీ చౌరస్తా

నాలుగు రోడ్లను కలిపే ట్రిపుల్ ఐటీ చౌరస్తాను సిగ్నల్ రహిత కూడలిగా తీర్చిదిద్దేందుకు జీహెచ్ఎంసీ పనులను చేపట్టింది. ఈ జంక్షన్‌లో రెండు ఫ్లై ఓవర్‌లు, రెండు అండర్‌పాస్‌లను నిర్మిస్తోంది. విప్రో చౌరస్తా, ఐసీఐసీఐ బ్యాంకు చౌరస్తాల్లోనూ ఫ్లై ఓవర్‌లు, అండర్ పాస్‌లు నిర్మిస్తామని జీహెచ్ఎంసీ ప్రణాళికను సిద్ధం చేసింది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఐటీ సంస్థలకు 30 ఏళ్ల పాటు ట్రాఫిక్ కష్టాలు తలెత్తకుండా పొడవైన ఫ్లై ఓవర్ నిర్మాణానికి టీజీఐఐసీ ముందడుగు వేసింది. ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం వ్యయం అంచనా ?700 కోట్లుగా ఉండగా.. దీని పొడవు 5 కిలోమీటర్లు, 24 మీటర్ల వెడల్పుతో ఫ్లై ఓవర్? నిర్మాణం జరగనుంది.

# నాడు మాట ఇచ్చాడు.. నేడు నెరవేర్చాడు..!

## నారా లోకేష్ కు లబ్ధిదారుల కృతజ్ఞతలు



అమరావతి, పలనాడు జ్యోతి : నాడు మాట ఇచ్చాడు.నేడు ప్రభుత్వం వచ్చిన పది నెలల్లోనే ఇచ్చిన మాట మంత్రి నారా లోకేష్ నెరవేర్చాడు. గత ఎన్నికలలో మంగళగిరి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం సందర్భంగా నియోజకవర్గం అధికారంలోకి వచ్చిన ఏడాది లోగా పట్టాలు పంపిణీ చేస్తానని నారా లోకేష్ హామీ ఇచ్చారు. నేడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం పది నెలల లోగానే ఇచ్చిన మాట నెరవేర్చుకుని ప్రజల మన్ననలను పొందారు. దీనితో లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తమకు పట్టాలు అందజేస్తున్న మంత్రి నారా లోకేష్ కు, కూటమి ప్రభుత్వానికి జీవితాంతం రుణపడి ఉంటామని లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

పండుగలా.. పట్టాభిషేకం

పండగ వాతావరణంలా ఇంటి లబ్ధిదారులకు ఇంటి పట్టాల పట్టాభిషేకం శుక్రవారం జరిగింది. ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేవు. గత దశాబ్ద కాలంగా ఆయా ప్రభుత్వ భూముల్లో ఇల్లు వేసుకుని నివాసం ఉంటున్న వారికి శాశ్వత ఇంటిని నివేశా పట్టాలు అందజేసిన మంత్రి స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ ను ప్రజలు కొనియాడుతున్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల లో భాగంగా 10 నెలలలోనే శాశ్వత ఇంటి నివేసా పట్టాలను అందజేసిన మంత్రి నారా లోకేష్ కు లబ్ధిదారులు రుణపడి ఉంటామంటూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

ఇళ్ల పట్టాలతో పాటు నూతన వస్త్రాలను లబ్ధిదారులకు స్వయంగా మంత్రి నారా లోకేష్ అందజేశారు. శాశ్వత నివేశ పట్టాలను అందుకున్న లబ్ధిదారులు తమ ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి నారా లోకేష్ ఇళ్ల పట్టాలను స్వయంగా అందజేయడంతో అందుకున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మంగళగిరి ని.. నారా లోకేష్ శాశ్వతంగా ఏలాలి..!

మంగళగిరి నియోజకవర్గాన్ని మంత్రి నారా లోకేష్ శాశ్వతంగా ఏలాలని ఆయన చేతుల మీదుగా శాశ్వత ఇల్ల పట్టాలందుకున్న లబ్ధిదారులు ఆకాంక్షించారు. కొండ చెరువు, కాలువ పోరంబోకు రైల్వే ఎండోమెంట్ భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలకు మంత్రి నారా లోకేష్ మన ఇల్లు మన లోకేష్, పేదలకు పట్టాభిషేకం పేరుతో శాశ్వత ఇల్లపట్టాల పంపిణీ కి శ్రీకారం చుట్టారు. మొదటి విడతలో 3000 మందికి శాశ్వత ఇల్ల పట్టాలను అందజేస్తున్నారు. గురువారం ఉండవల్లిలో గోవింద్ సీతా మహాలక్ష్మి ఇంటికి స్వయంగా వెళ్లి మంత్రి లోకేష్ బట్టలు పెట్టి మొదటి శాశ్వత ఇంటి పట్టా అందజేశారు.

శుక్రవారం నాడు ఎర్రబాలెం గ్రామానికి చెందిన 248 లబ్ధిదారులకు శాశ్వత ఇళ్ల పట్టాలను. అందజేశారు ఎర్రబాలెం గ్రామంలో ఎస్టి సామాజిక వర్గానికి చెందిన కుంభ తిరుమల ,గోపి దంపతులు మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శాశ్వత ఇంటి పట్టా అందుకున్నారు. తిరుమల అనే మహిళ స్పందిస్తూ నా భర్త పారిశుద్ధ్య కార్మికుడిగా పని చేస్తున్నాడు. గత 10 ఏళ్లుగా ఇద్దరు పిల్లలతో కలిసి ఎర్రబాలెం ట్యాంకు వద్ద పూరి పాకలో నివాసం ఉంటున్నాము. వైసీపీ ప్రభుత్వం ఇళ్లను తొలగిస్తుతే లోకేష్ ను కలిసి మా ఆవేదన వ్యక్తం చేసాము. మమ్మల్ని ఓదార్చి తమ ప్రభుత్వం లో శాశ్వత పట్టాలు అందజేస్తామని ఆనాడు లోకేష్ హామీ ఇచ్చారని అన్నారు. అన్నట్లుగానే ఇంటి పట్టా అందించారని వారు సంతోషంగా తెలిపారు.

తమకు శాశ్వత ఇంటి పట్టా అందజేసిన ఎర్రబాలెం గ్రామానికి చెందిన 70 ఏళ్ల కాజా భారతి అనే వృద్ధురాలు లోకేష్ మంగళగిరి నియోజకవర్గాన్ని శాశ్వతంగా ఏలాలని ఆకాంక్షించారు. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన తాము కుమార్తెలతో కలిసి ఎర్రబాలెం ఆంజనేయ స్వామి గుడి వద్ద పూరిపాక వేసుకొని 15 ఏళ్లుగా జీవిస్తున్నా మన్నారు. నా కుమార్తెకు ఇద్దరు సంతానం. భర్త లేదు. ప్రభుత్వం నాకు పెన్షన్ అందిస్తోంది. వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మన్నారు. మంత్రి నారా లోకేష్ ఇప్పుడు శాశ్వత పట్టా మంజూరు చేయటంతో నూతన ఇల్లు నిర్మించుకుంటామని సంతోషం వ్యక్తం చేసి పట్టా అందించి అండగా నిలిచిన మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఎంతోమంది పాలకులు వచ్చిన శాశ్వత పరిష్కారం చూపలేదని మంత్రి నారా లోకేష్ అధికారం చేపట్టిన 10 నెలల్లోనే మంగళగిరి నియోజకవర్గంలోని లబ్ధిదారులు అందరికీ ఇంటి శాశ్వత పట్టాలను అందజేయడంతో వారు ఆనందంతో ఉప్పంగి పోతున్నారు. ఇళ్ల పట్టాలని అందుకున్న లబ్ధిదారులు టిడిపి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి,మంత్రి స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ కు, జీవితాంతం రుణపడి ఉంటామని లబ్ధిదారులు అంటున్నారు.

# కుక్కల దాడిలో జింక మృతి - ఆ రక్తపు మరకలు రాహుల్ కే అంటుతాయన్న కెటిఆర్



హైదరాబాద్, పలనాడు జ్యోతి : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కుక్కల దాడిలో ఓ జింక ప్రాణాలు కోల్పోయిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఆ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేతికే అంటాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. అత్యాశతో కూడిన కాంగ్రెస్ ప్రభుత్వం జింకలకు నెలవైన కంచ గచ్చిబౌలి భూములను ధ్వంసం చేసింది. దీంతో ఆ ప్రాంతంలో కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ జింకను చంపాయి. కంచ గచ్చిబౌలి మినీ ఫారెస్ట్‌ను రేవంత్ రెడ్డి బుద్ధిహీనంగా ధ్వంసం చేయడం వల్ల విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు. వన్యప్రాణుల ఈ దారుణ హత్యపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు.

కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయడంతో.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు జింక వచ్చింది. జింకను చూసిన కుక్కలు మొరుగుతూ.. దానిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాయి. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన జింకను హెచ్‌సీయూ విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది.. వెటర్నరీ ఆస్పత్రికి తరలించారు. జింకకు తీవ్ర రక్తస్రావం జరిగింది. దీంతో అది చనిపోయింది.ఇక చాలా జింకలు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఆ జింకలను జనాలు చేరదీసి.. వాటికి నీళ్లను అందిస్తున్నారు. మూడు రోజుల్లో 100 ఎకరాల్లో పచ్చని చెట్లను నరికివేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై జనాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక



# కృష్ణారెడ్డి చొరవ...కావలి పట్టణ ప్రజలకు కానుక..

## మూడు ముఖ్య ఆలయాలను ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ శాఖ తమ అధీనంలోకి ...



కావలి పలనాడు జ్యోతి,కావలి పట్టణంలో ప్రసిద్ధి చెందిన మూడు ముఖ్య ఆలయాలను ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ శాఖ తమ అధీనంలోకి తీసుకుంది...కావలి పట్టణ పాతవూరు లోని శివాలయం,బంగారపు దుకాణాల సమీపంలో వున్న విష్ణు ఆలయం మరియు కావలి గ్రామ దేవతగా చెప్పుకునే కలుగోల శాంభవి అమ్మవారి ఆలయాలను దేవాదాయ శాఖ తన ఆధీనంలోకి తీసుకుంది.ఈవో గా అరవ రాధాకృష్ణ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎన్నో రోజుల కావలి పట్టణ ప్రజల కల నేడు కావలి శాసనసభ సభ్యులు వెంకట కృష్ణారెడ్డి చొరవతో నెరవేరింది అంటూ పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమములో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా కావలి పట్టణ పోలీసు అధికారులు తగు చర్యలు చేపట్టారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి రోటరీ క్లబ్ భద్రాచలం చేయూత




ఎటపాక మార్చ్ 4, (పలనాడు జ్యోతి) గత నెల హెూలీ పండుగ రోజున మార్చి 14వ తారీకు ఎటపాక మండలం సీతాపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో రోజు వారి కూలి పని చేసుకొనే కాటూరి నరసమ్మ అనే అభాగ్యురాలి యొక్క తాటాకు ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది . ఈ విషయాన్ని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు రోటరీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ షేక్ అజీమ్ గారికి తెలియజేయగా రోటరీ క్లబ్ భద్రాచలం వారు బాధిత కుటుంబానికి 10000 /- రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు ధారా బాలాజీ వైస్ ప్రెసిడెంట్ షేక్ అజీమ్ సెక్రెటరీ నూకల విద్యాసాగర్ ట్రెజరర్ వందవాసు శీను మరియు తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వల్లభనేని చందు గ్రామ కమిటీ అధ్యక్షుడు దుద్దుకురి సతీష్ కొట్టే బాబు కుచ్చెలపాటి కొండయ్య దారా సంతోష్ ముక్తేష్ పాల్గొన్నారు

# మంత్రి జనార్ధన్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కావ్యా, ఎంఎల్‌సి బీద రవిచంద్ర



కావలి పలనాడు జ్యోతి: రోడ్లు భవనాలు మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రివర్యులు జనార్ధన్‌రెడ్డిని విజయవాడలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, కావలి శాసనసభ్యులు కావ్యా కృష్ణారెడ్డి కలిసారు. బీద రవిచంద్ర మంత్రి జనార్ధన్‌రెడ్డికి శాలువ కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు.

# రిజర్వేషన్ కల్పనకు కరపత్రం ఆవిష్కరణ




అమలాపురం పలనాడు జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4: డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, బహుజన సమాజ్ పార్టీ, అమలాపురం ఎర్రవంతెన వద్ద ఉన్న పార్టీ కార్యాలయం నందు జిల్లా అధ్యక్షులు కుసుమ వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశం జరిగింది.ఈనెల 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ వద్ద బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు కల్పనకు ప్రభుత్వంపై నిరసన కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు సమావేశం ఏర్పాటు చేసి కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ కాశీ లక్ష్మి భవాని, ఉపాధ్యక్షులు వాకపల్లి భీమారావు,ప్రధాన కార్యదర్శి బూసి జాన్ మోషే,గుర్రపు కొత్తియ్య,బడుగు భీమేశ్వరరావు,ఆకుమర్తి భూషణం,జె.ఎస్ డి.రాజు, గంగరాజు,బడుగు మరిదేస్, జనిపల్లి నాని,పరమట వెంకట శ్రీను, పాల్గొన్నారు.

# రైతు నేస్తం కూటమి ప్రభుత్వ లక్ష్యం

## పవర్ టిల్లర్ల పంపిణీ లో పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



అయినవిల్లి పలనాడు జ్యోతి ఏప్రియల్ 4 :తెలుగుదేశం – జనసేన – భాజపా కూటమి రైతు నేస్త ప్రభుత్వంగా నిరూపించుకుంటోందని,పి. గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. అయినవిల్లి మండల కార్యాలయంలో సబ్సిడీ పవర్ టిల్లర్‌ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేశారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, మెకానికల్ పరికరాల వినియోగం పెరిగితే రైతుల ఆదాయం పెరుగుతుందనే ఉద్దేశ్యంతో సబ్సిడీపై పవర్ టిల్లర్‌లను అందజేస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు పెట్టుబడి భారం తగ్గించి అధిక దిగుబడి సాధించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ తరహా మరిన్ని పథకాలను త్వరలో తీసుకువస్తామని అన్నారు.

పంపిణీ వివరాలు:

మొత్తం లబ్ధిదారులు: 6 మంది రైతులు

ఒక్కో పవర్ టిల్లర్ ధర: రూ 2,29,500

సర్కారు సబ్సిడీ: రూ 1,00,000

రైతు వాటా: రూ 1,29,500

మొత్తం టిల్లర్‌ల ఖర్చు: రూ 13,77,000

ప్రభుత్వ సబ్సిడీ మొత్తం: 6,00,000 అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మండల అధికారి శోభ, విస్తరణాధికారులు, రైతులు, సర్పంచులు ఎంపీటీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ఏఎంసీ చైర్మన్



పలనాడు జ్యోతి :పశ్చిమగోదావరి జిల్లా: ఆచంట/పెనుమంట్ర: ఏప్రిల్ 4బీపెనుగొండ ఏఎంసీ చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు బడేటి బ్రహ్మాజీ ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం కొమ్ము చిక్కాలలోని బ్రహ్మాజీ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు తప్పక లభిస్తుందని ఎమ్మెల్యే పితాని అన్నారు. పెనుగొండ ఏఎంసీ అభివృద్ధికి కృషి చేస్తానని బ్రహ్మాజీ అన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లు బిజెపి హిందుత్వ ఎజెండాలో భాగమే. సిపిఎం



పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ :ఏప్రిల్ 4: వక్ఫ్ సవరణలను బీజేపీ యొక్క హిందుత్వ ఎజెండాలో భాగమే అని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ వెంకటేశ్వరరావు అన్నారు . శుక్రవారం పెనుగొండ జామియా మసీదు వద్ద జరిగిన నిరసనల్లో ఆయన మాట్లాడుతూ ఈ సవరణలను మైనారిటీల మత స్వేచ్ఛపై దాడిగా అభివర్ణించారు.రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ (ఆర్టికల్ 25) కింద ముస్లింలు తమ ఆస్తులను వక్ఫ్ బోర్డుల ద్వారా నిర్వహించుకునే హక్కును ఈసవరణలుకాలరాస్తాయని విమర్శించారు.వక్ఫ్ బోర్డు అధికారాలను తగ్గించడం, కలెక్టర్‌లకు ఆస్తులపై నిర్ణయాధికారం ఇవ్వడం మైనారిటీల ఆస్తులు స్వాధీనం చేసుకునేందుకు అవకాశం కల్పిస్తుంది అన్నారు. దేశవ్యాప్తంగా 9.4 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న వక్ఫ్ ఆస్తులు ప్రమాదంలో పడతాయని అనుమానం వ్యక్తం చేశారు. సిద్ధాంతం గ్రామ మసీదు వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో పెనుగొండ మండల సిపిఎం పార్టీ కార్యదర్శి షేక్ పాదుషా మాట్లాడుతూ వక్ఫ్ బోర్డుల స్వయం ప్రతిపత్తి తగ్గడం ద్వారా వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతర సభ్యులను చేర్చడం, ఆస్తి గుర్తింపులో ప్రభుత్వ జోక్యం పెరగడం వల్ల ఈ సంస్థల స్వతంత్రత దెబ్బతింటుందని అన్నారు. ఇది మోడీ ప్రభుత్వం ముస్లిం మైనారిటీల అణచివేతకు దారి తీస్తుందని విమర్శించారు. ఈ బిల్లును రాజ్యాంగ విరుద్ధమైనదిగా, మైనారిటీ హక్కులను హరించేదిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ జామియా మసీద్ అధ్యక్షులు షేక్ నాగూర్ మీరా, కార్యదర్శి రెడీమేడ్ భాషా, షేక్ సుజాయుద్దీన్, షాకీర్ బాయ్, ఎస్కే షరీఫ్, సిద్ధాంతం గ్రామ మసీదు అధ్యక్షుడు షేక్ అమిన్, ఎండి షాన్ వెష్, సిపిఎం నాయకులు మాదాసు నాగేశ్వరరావు, కడలి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి.కావలి ఏ.ఓ లలిత ఆదేశాలు



కావలి పలనాడు జ్యోతి కావలి మండలంలోని రైతుల నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కావలి వ్యవసాయ అధికారిణి (ఏఓ) లలిత వ్యవసాయ శాఖ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం కావలి వ్యవసాయ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ పథకాలకు రైతులకు ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఈ సంఖ్య ద్వారానే రైతులకు ప్రభుత్వ పథకాల లబ్ధి నేరుగా అందుతుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఏఓ లలిత మాట్లాడుతూ, వ్యవసాయ సహాయకులు (వీఏఏలు) గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల రైతులకు పంట నష్టం పరిహారం, రాయితీపై విత్తనాలు మరియు ఎరువులు, రైతు భరోసా వంటి అనేక ప్రయోజనాలు అందుతాయని వివరించారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా వీఏఏలు చొరవ చూపాలని ఆమె కోరారు. ఇప్పటివరకు నమోదు చేసుకోని రైతులు వెంటనే తమ సమీపంలోని వ్యవసాయ కార్యాలయాన్ని లేదా గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఏఓ లలిత విజ్ఞప్తి చేశారు. ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి వ్యవసాయ శాఖ సిబ్బంది అన్ని విధాలా సహకరిస్తారని ఆమె హామీ ఇచ్చారు. నిర్దేశిత సమయంలోగా లక్ష్యాన్ని చేరుకునేందుకు సమన్వయంతో పనిచేయాలని ఆమె సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య బడ్జెట్ సమావేశం






పలనాడు జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ఏప్రియల్ 4 :అయినవిల్లి మండలం సర్వ సభ్య బడ్జెట్ సమావేశం ఎంపీపీ మట్టపర్తి నాగ విజయలక్ష్మి అధ్యక్షతన శుక్ర వారం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో జరిగిన సర్వసభ్య సమావేశం సమయంలో అసెంబ్లీ కార్యక్రమాల్లో ఉండటంవల్ల తాను హాజరు కాలేకపోయానని అన్నారు. మండల సమావేశంలో ఎంపీపీ మండలానికి పెద్ద అని, సభ్యులు ప్రశ్నించే విధంగా ఉండకూడదని,మండలంలోని 21 గ్రామాలు ఎంపీపీ కి సమానమని అన్నారు. 2025- 26 బడ్జెట్ అంచనాలకు సంబంధించి 68 కోట్ల 32 లక్షల 60 వేల రూపాయల ఆదాయ వ్యయం చూపుతూ 29,400 మిగులు బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఈ బడ్జెట్ ఆమోదించినట్లు సమావేశం ఎదుట మినిట్స్ బుక్ లో ఎమ్మెల్యే తో పాటు ఎంపీపీ విజయలక్ష్మి, ఎంపీడీవో భీమారావు సభ్యులు సంతకాలు చేశారు. అయితే ఈ సమావేశంలో ఎంపీపీ స్వగ్రామం విలస లో వైయస్సార్సీపి ఎంపీటి సీ అయినటువంటి ఎంపీపీ విజయలక్ష్మి మరో జనసేన పార్టీ ఎంపీటీసీ కొప్పాల ఈశ్వరి రాంబాబు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.ఆ గ్రామ ఎంపీటీసీలు కు ఇంచుమించు గ్రాంట్లు మంజూరు కావడంతో కొంతమంది టీడీపీ కూటమి నాయకులు ఫిర్యాదు చేయడం పట్ల పలువురు చర్చించుకున్నారు. సమావేశంలో తమ గ్రామాలకు గ్రాంట్లు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో పలు గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానవతా ఆధ్వర్యంలో స్టీల్ గ్లాసులు ,ప్లేట్లు అందజేత




పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: తణుకు : ఏప్రిల్ 4: స్థానిక ఎస్. ఎన్. వి. టి . ప్రభుత్వ జూనియర్ కళాశాల, తణుకు విద్యార్థులకు విశిష్ట దాత చిట్టూరి సుజాత చే స్పాన్సర్ చేయబడిన 200 స్టీలు గ్లాసులు మరియు కటారి శారదా దేవి మరియు ఇతర దాతల చే స్పాన్సర్ చేయబడిన 50 భోజనం ప్లేట్లను మానవత సభ్యులు విద్యార్థులకు బహుకరించారు. కళాశాల ప్రిన్సిపాల్ వి. తులసి లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తణుకు మండలం అధ్యక్షురాలు కటారి శారదా దేవి మాట్లాడుతూ దాతల సహకారంతో ఈ కళాశాలకు ఇప్పటికే 2 కంప్యూటర్లను, మధ్యాహ్న భోజనానికి అవసరమైన వంట సామాగ్రిని, ఒక మైక్ ని అందించాము అని అన్నారు. ప్రిన్సిపాల్ కోరిక మేరకు ఈరోజు మరల దాతల సహకారంతో గ్లాసులు ప్లేట్లు విద్యార్థులకి ఇచ్చామని అన్నారు. ప్రిన్సిపాల్ వి తులసి లక్ష్మి. తణుకు మానవతా సంస్థకు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ విస్తరణ మరియు అభివృద్ధి కమిటీ డాక్టర్ కోడూరి రాధా పుష్పావతి, శాంతి ర్యాలీ కమిటీ చైర్మన్ గమిని రాంబాబు, జిల్లా ప్రతిభా పురస్కారాల కమిటీ చైర్మన్ బోయపాటి రామలక్ష్మి, తణుకు మానవతా సంస్థ కార్యదర్శి బొల్లం రామ కాశి, కోశాధికారి అక్కిన కాశీ విశ్వనాథం ,

పూర్వపు అధ్యక్షులు ఆలపాటి సుబ్బారావు, సభ్యులు మురళీ హరినాథ్, ఆకెళ్ళ సుబ్రహ్మణ్యం, సత్తిరాజు, డాక్టర్ కే రామలక్ష్మి, అక్కిన లక్ష్మి, మణిదీప్ జయప్రకాష్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలీసెట్ పై ఉచిత శిక్షణ ప్రారంభం




కశింకోట : పలనాడు జ్యోతి: కశింకోట ఆర్. ఇ. సి. ఎస్ పాలిటెక్నిక్ కళశాలలో ఉచిత శిక్షణా తరగతులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి ఉమాశంకర్ గురువారం ప్రారంభించారు. ఆర్. ఇ. సి. ఎస్ పరిధిలోని వినియోగదారుల పిల్లలు మరియు జిల్లాలోని 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు అంతా ఈ అవకాశం ఉపయోగించుకోవచ్చున్నారు. శిక్షణకు వచ్చే ప్రతి విద్యార్థికి స్టడీ మెటీరియల్ కూడా ఉచితంగా ఇవ్వబడును తెలిపారు, ఇంజనీరింగ్ కోర్సు చదవటానికి మరియు ఉద్యోగావకాశాలకు పాలిటెక్నిక్ విద్య చాలా ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. పాలిటెక్నిక్లో ఏ బ్రాంచ్ తీసుకోవాలి, ఉద్యోగావకాశాలు స్కోప్ ఎలా ఉంటాయి వంటి అంశాలపై కెరీర్ కౌన్సెలింగ్ కూడా ఇవ్వబడుతుంది అని, పాలీసెట్ఎంట్రన్స్ పరీక్షకు ఇంకా దరఖాస్తు చేయకపోతే, కళాశాలలో ఉచితంగా దరఖాస్తు చేయబడుతుందన్నారు. శిక్షణా తరగతులు ప్రతి రోజు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహింపబడతాయని తెలియచేసారు.

# ఘనంగా చలివేంద్రం ప్రారంభం



కావలి పలనాడు జ్యోతి:,. కావలి పట్టణంలోని స్థానిక ట్రంకు రోడ్డులోని "తిరుమల జనరల్ స్టోర్స్" వద్ద ఉచిత మజ్జిగ,చల్లని మంచి నీరు చలివేంద్రాన్ని కావలి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ కావలి సహాయ వ్యవసాయ సంచాలకులు "నాగరాజు" మరియు మండల వ్యవసాయ అధికారి "లలిత" ప్రారంభించారులి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో ప్రజల దాహార్తి తీర్చేలా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఈ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా నిత్యం అందుబాటులో ఉ ండే ఈచలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎరువులు పురుగుమందులు విత్తనాల అసోసియేషన్ అధ్యక్షుడు బచ్చు ఏడుకొండలరావు, ఉపాధ్యక్షులు నేరెళ్ల జ్వాలా సుబ్బారావు, సభ్యులు పేరూరు శివప్రసాద్, బీసు నాగ మోహన్ రావు,వెల్లంపల్లి మోహన్ రావు,సురె కృష్ణారెడ్డి, బచ్చు తేజ,రవి,వెంకట సురేష్, దేవరపల్లి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో గ్రామాలాభివృద్ధి : కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ



గణపవరం (పశ్చిమ గోదావరి):పలనాడు జ్యోతి: గ్రామాలాభివృద్ధికి ప్రభుత్వ నిధులతోపాటు దాతల సహకారంతో అభివృద్ధి చేయటం సాధ్యమని కేంద్ర ఉక్కు గనుల భారీ పరిశ్రమల సహయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. గణపవరం నివాసి ఎన్ ఆర్ ఐ వేగేశ్న అనంత కోటిరాజు వేగేశ్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. పుట్టిన ఊరు ఆభివృద్ధికి ఈరోజు 50 కోట్లు రుపాయాలు అందించి గ్రామ ప్రజలకు దాహర్తి తీర్చుడానికి ముందుకు రావటంవలన స్థానిక గాంధీ చెరువు ను రూ.20 కోట్లుతో అభివృద్ధి చేశారని చెప్పారు. అంతేకాకండా రూ.15 కోట్లుతో వాటర్ టేంకు నిర్మాణం చేసి ఆర్వో ప్లాంటుని ఏర్పాటు చేసారని చెప్పారు మరో 15 లక్షలతో జగన్నాదపురంలో పాఠశాలకిఅదనపు గది కాంపౌండు హాలు నిర్మాణం చేసారని చెప్పారు అమెరికా వెళ్ళినా పుట్టిన ఊరు అభివఅద్ధి కి భూరి విరాళాలు అందించి గ్రామ అభివృద్ధి కి చేయూత ఇస్తున్న అనంత కోటి రాజు ధన్యులని అన్నారు ఈకార్యక్రమంలో స్తానిక శాసన సభ్యులు పత్సమట్ల దర్మరాజు రాష్ట్ర జలవనురుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు ఉపసబాపతి కనుమూరి రఘు రామక్రిష్ణంరాజు ఉంగుటూరు మాజి శాసన సభ్యులు పుప్పాల శ్రీనివాస్ రావు గణపవరం సర్పంచి మూరా అలంకారం మండలపరిషత్ అభివృద్ధి అదికారి ఆర్ బేబిలక్ష్మి మండలంలో అదికారులు కూటమి నాయకులు అనంతకోటి రాజు కుటుంబ సబ్యులు పాల్గొన్నారు.

# పస్తుల్లో ఉపాధి కూలీలు



కాకినాడ :పలనాడు జ్యోతి: గ్రామీణ ప్రాంతాల్లో నానాటికి వ్యవసాయ పనులు తగ్గిపోతున్నాయి. యంత్రాల ప్రవేశంతో వ్యవసాయ కార్మికులకు పనులు సన్నగిల్లుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పథకం వీరికి ఎంతగానో ఉ పయోగపడుతుంది. వేతనాలు తక్కువ అయినా ఈ పథకం అనేక కుటుంబాలకు జీవనాధారంగా నిలుస్తుంది. పేదల జీవనోపాధికి దోహదం చేస్తున్న ఉపాధి పథకంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. ఉపాధి హామీ పథకాన్ని క్రమంగా నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతున్నాయి. వ్యవసాయ కార్మికుల జీవనోపాధిని దెబ్బతీసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు కన్పిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇస్తున్న అరకొర వేతనాలు నెలల తరబడి పెండింగ్లో ఉంచుతున్నారు. దీంతో ఈ పథకం పైనే ఆధారపడి జీవిస్తు న్న వ్యవసాయ కార్మికులు వస్తువులతో కాలం వెళ్లదీస్తున్నారు. కొంత మంది అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఏడాదికి 200 రోజులు పనులు కల్పించాలని, కనీస వేతనం రోజుకి రూ.600 ఇవ్వాలనే డిమాండ్లు గత కొన్నేళ్లుగా వ్యవసాయ కార్మికులు నుంచి వినిపిస్తున్నాయి. కానీ పాలకుల్లో ఏమాత్రం స్పందన కన్పించడం లేదు. జిల్లాలోని 20 మండలాల్లో 385 గ్రామ పంచాయతీ లుండగా 2.74 లక్షల జాబ్ కార్డుల పరిధిలో 4.48 లక్షల మంది కూలీలు ఉన్నారు. వీరిలో రెగ్యులర్గా 3.15 లక్షల మంది పని చేస్తున్నారు. ఆర్థిక సంవత్సరం ఈ నెల నుంచి ప్రారంభం కావడంతో ఇప్పటికే జిల్లాలో పనులు గుర్తింపు పూర్తయింది. దీంతో అధికారులు అరకొరగానే పనులు కల్పిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో కేవలం సుమారు 9 వేల మంది మాత్రమే పని చేస్తున్నారు. గత నెల రోజులుగా గరిష్ట ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోయాయి. ఎండలు మండుతున్నాయి. ఈ నేపథ్యంలో పని ప్రదేశంలో సౌకర్యాల లేమీతో ఒక పక్క కూలీలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు.వేతనాలు అందక అవస్థలుగ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వ్యవసాయ కార్మికులందరూ ఉపాధి వేతనాలపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. గత 11 వారాలుగా వేతనాలు అందని పరిస్థితి నెలకొంది. జనవరి 16 నుంచి వేతనాలు తమ ఖాతాల్లో జమ కావడం లేదని కూలీలు గగ్గోలు పెడుతున్నారు. ఎటువంటి సౌకర్యాలు లేకపోయినా కుటుంబ పోషణ కోసం తప్పనిసరి పరిస్థితుల్లో ఉపాధి పనులకు వెళుతూ అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వారానికి ఒకసారి ఖాతాల్లో సొమ్ములు వేయాల్సి ఉంది. నిధుల కొరత పేరుతో కూటమి సర్కారు ఉపాధి కూలీల జీవితాలతో ఆటలాడుతోంది. రెక్కాడితేనే కానీ డొక్కాడని దుస్థితిలో ఉన్న పేదలు పస్తులు ఉండే పరిస్థితులు నెలకొన్నాయి. ఒక కూలీ 6 రోజులూ పనికి వెళితే రోజుకి రూ.270 నుంచి రూ.280 చొప్పున వారానికి రూ.1,680 వస్తుంది. జిల్లాలో ఒక్కొక్కరికి సుమారు రూ.17 వేలు వరకూ వేతనాలు అందాల్సి ఉంది. జిల్లా వ్యాప్తంగా దాదాపు రూ.18.02 కోట్లపైనే బకాయిలు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# గ్రామాల్లో అభివృద్ధి పండుగ

**ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**

**నారాయణవనం మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన**

**ఎమ్మెల్యే చే అభివృద్ధి పనులకు భూమి పూజలు, ప్రారంభోత్సవాలు**



నారాయణవనం పలనాడు జ్యోతి రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడి పది నెలలు తిరగక ముందే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు పండుగ వాతావరణంలో ప్రారంభమవుతున్నాయని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే నారాయణవనం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ, ప్రారంభోత్సవాలలో పాల్గొన్నారు. ఉదయం 10 గంటలకు నారాయణవరం మండలంలోని ఎలకాటూరు రోడ్డు నుండి పాలమంగళం (దక్షిణం) ఎస్టీ కాలనీ వరకు నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డులో ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం బీసీ కాలనీ వాటర్ ట్యాంక్ వద్ద నూతనంగా నిర్మించిన పశువుల నీటి తొట్టె నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. 11 గంటలకు నారాయణవనం లోని వ్యవసాయ కార్యాలయం వద్ద రైతులకు వ్యవసాయ పనిముట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అక్కడ నుండి నారాయణవనం బాలుర జడ్పీ హైస్కూల్ వద్దకు చేరుకొని నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను ఎమ్మెల్యే ప్రారంభించిపెట్టారు. మధ్యాహ్నం 12 గంటలకు నారాయణవనం సందు వీధి వద్ద నూతన బోరు మోటారు, మినీ ట్యాంక్ ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆది మూలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా కనీవినీ ఎరగని రీతిలో గ్రామాల్లో అభివృద్ధి పనులు ఉవ్వెత్తున జరుగుతున్నాయని కొనియాడారు. ఇంతటి అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వల్లే సాధ్యమని, ఆయన ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యే గా ప్రజలకు సేవచేసే భాగ్యం కలగడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్, ఎంపీపీ దివాకర్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదోళ్ల సొంతింటి కల సాకారం చేయండి



కోవూరు ( పలనాడు జ్యోతి ) ఏప్రిల్ 4 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కోవూరు నియోజకవర్గం పరిధిలో ఇళ్ళు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి శుక్రవారం నెల్లూరు నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్ధసారధి గారి సమక్షంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఆమె కోవూరు నియోజకవర్గ పరిధిలోని గృహ నిర్మాణ సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అప్పులు చేసి ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసుకున్న 869 మంది లబ్దిదారులకు చెల్లించాల్సిన 2 కోట్ల 84 లక్షల 90 వేల బకాయిలు త్వరగా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కోవూరు నియోజకవర్గంలో 2,502 ఇళ్ళు నిర్మించేందుకు అగ్రిమెంట్ చేసుకున్న30 మంది కాంట్రాక్టర్లు ఐదేళ్లలో కేవలం 640 ఇళ్లు మాత్రమే పూర్తి చేశారన్నారు. సకాలంలో పనులు చేయని పాత కాంట్రాక్టర్లను తొలగించి కొత్త కాంట్రాక్టర్ల ద్వారా మిగిలిన 1,862 ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి లబ్దిదారులకు అందివ్వాలన్నారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన 2.0 పథకంలో భాగంగా 8,900 మంది దరఖాస్తు చేసుకొని ఉన్నారన్నారు. ఎస్సి, ఎస్టీలతో పాటు బిసిలు అధిక సంఖ్యలో వున్న కోవూరు నియోజకవర్గానికి అదనంగా మరో 10 వేల ఇళ్ళను మంజూరు చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మంత్రి పార్ధసారధి ని కోరారు. డెల్టా ఏరియా కావడంతో చాలా చోట్ల ప్రభుత్వ స్థలాల కొరత వుందని అటువంటి ప్రాంతాలలో ప్రైవేట్ భూమి కొనుగోలు చేసి ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు యివ్వాలని ఆమె మంత్రి దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ కాలనీలలో రోడ్లు, విద్యుత్ మరియు తాగునీటి సదుపాయాలు కల్పించాలన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచనతో స్పందించిన మంత్రి పార్ధసారధి ప్రభుత్వ గృహ సముదాయాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, ఉదయగిరి, కావలి, సర్వేపల్లి ఎమ్మెల్యేలు కాకర్ల సురేష్, కావ్య కృష్ణారెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తో పాటు జిల్లా హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితునికి 'గుడ్ సీడ్' రూ.25 వేల సాయం



అల్లవరం :పలనాడు జ్యోతి: కిడ్నీ బాధితునికి గుడ్‌సీడ్ ఫౌండేషన్ తరపున శు క్రవారం రూ.25వేలు ఆర్థిక సాయం అందజేశారు. గుండెపూడి పోతులవారి పేట కు చెందిన నీతిపూడి సురేష్ కు రెండు కిడ్నీలు అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు గుడ్‌సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణా రావు కిడ్నీ బాధితుడు సురేష్ వైద్యానికి ఆర్థిక సాయం అందించారు. రమణారావు అంది ంచిన రూ.25 వేల చెక్కును గుండెపూడి పోతుల వారి పేటలోని సురేష్ కుటుంబం కుటుంబ సభ్యులకు గుడ్‌సీడ్ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఆర్థిక సాయం అంద జేసిన గుడ్‌సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణా రావుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయ కులు సాధనాల శ్రీను, ఎంపిటిసి సభ్యులు మాకే కృష్ణమూర్తి, విక్రమ్, పోతుల సత్యనారా యణ, పోతుల రఘు, జంగా సత్తిబాబు, చొప్పెల్ల మధు, పినిపే ప్రకాష్, మర్రి రత్న కుమార్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామీణ పేదల ఉపాధి, ప్రమాణాలే ప్రభుత్వ లక్ష్యం..

## మాగులూరి హరిబాబు (రాష్ట్ర ఎస్ ఈ ఆర్ పి స్టాండింగ్ కౌన్సిల్)





అమరావతి పలనాడు జ్యోతి ప్రజలు..ప్రభుత్వం.. పరిపాలన.. పెట్టుబడులు.. ఇలా ప్రతి అంశంలో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ సామాజిక స్థితిగతులను,జీవనోపాధిని మెరుగుపరచడం ద్వారా పేదరిక తగ్గింపును సులభతరం చేయడానికి ఆధునిక పద్దతులను,విద్య, ఉపాధి, వృత్తి నైపుణ్యం రంగాలను బలోపేతం చేసి పేదల స్థితిగతులను, జీవన ప్రమాణాలను మెరుగుపరచి.. వారిని అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తున్నారని అడ్వకేట్ హరిబాబు అన్నారు.. మాలాంటి వారికి దిశా నిర్దేశం చేస్తున్నారని అన్నారు. గ్రామీణ యువత కూడా ప్రభుత్వం అందిస్తున్న చేయూతను.. అవకాశాలను అందిపుచ్చుకొని తమ భావి జీవితానికి బాటలు వేసుకోవాలి అన్నారు.. ప్రతి ఇంటి నుండి విద్యావంతులు రావాలి అని కోరారు.. సామాజిక బాధ్యతతో గ్రామీణ పేదలకు చేయందించటమే చంద్రబాబు నూతన ఆవిష్కరణ పీ-4 ముఖ్య ఉద్దేశం. నారా లోకేష్ నాపై ఉంచిన విశ్వాసంతో రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ఎస్. ఈ.ఆర్.పిస్టాండింగ్ కౌన్సిల్ గా భాద్యతలు నిర్వహిస్తున్నాను అన్నారు..

# మద్యం షాపును తొలగించండి లేదంటే ప్రత్యక్ష ఆందోళన చేపడుతాం : సిపిఎం పార్టీ





అమలాపురం పలనాడు జ్యోతి ఏప్రిల్ 4:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మాచవరం గ్రామం వెంకటేశ్వర కాలనీ కుసుమేవారిపేట చినకుసుమేవారి పేటలకు ఆనుకుని ఉన్న మద్యం షాపును తక్షణమే తొలగించాలని ఈరోజు ఎక్సైజ్ డిఎస్పి ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు హజరై మద్దత్తు తెలిపారు. నిన్న అమలాపురం ఎక్సైజ్ సూపర్డెంట్ కార్యాలయం వద్ద మహిళలు నిరసన కార్యక్రమానికి దిగడం మీ అందరికీ విదితమే ఈ సందర్భంగా ఎంక్వయిరీ కి వచ్చినటువంటి ఎక్సైజ్ డిఎస్పి ఎదుట గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేసారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెంవెంకటేశ్వరరావు మాట్లాడుతూ తక్షణం మహిళలు రక్షణ లెని విదంగా ఏర్పాటు చేసిన మద్యం షాపుని తక్షణమే ఇక్కడి నుంచి తొలగించాలని డిమాండ్ చేసారు. ఎటువంటి పంచాయతీ అనుమతులు తీసుకోకుండా అంబాజీపేట నుండి ఇక్కడికి షాపును షిఫ్టింగ్ చేశారని ఒకపక్క స్కూలు మరోపక్క అంబేద్కర్ విగ్రహం ఇరువైపులా గ్రామాలు ఉన్న ప్రజలకు మహిళలకు ఇబ్బందికరం గా ఉన్న స్థలం లో అక్రమంగా మద్యం షాపును ఏర్పాటు చేయడం హాస్యాస్పదమని పైగా ఎంక్వైరీ కి వచ్చినటువంటి ఎక్సైజ్ డిఎస్పి గారు మీ గ్రామానికి 150 మీటర్లు దూరంలో మద్యం షాపు ఏర్పాటు చేశారని మీకేంటి అభ్యంతరం అని మహిళలు ప్రశ్నించగా మహిళలందరూ డిఎస్పీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇప్పటికే మద్యం తాగినటువంటి మందుబాబులు మహిళల పట్ల అసభ్యకరంగా వ్యవహారం చేస్తున్నారని ఈ చుట్టుపక్కలంతా నిర్మానుష ప్రదేశమని అరటి తోటలు కొబ్బరి తోటలో ఉన్నాయని స్కూలుకు వెళ్లేటువంటి పిల్లలకి ఆడపిల్లలకి రక్షణ లేకుండా పోతుందని వివిధ పనులు చేసుకునేటువంటి మహిళలకు రక్షణ లేకుండా పోతుందని కావున ఈ మద్యం షాపును తొలగించాలని మహిళలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు తక్షణం మహిళలకు రక్షణ లేనటువంటి మద్యం షాపుని ఇక్కడ నుంచి తొలగించాలని, లేనిపక్షంలో ఈ మద్యం షాపు ఎదురుగా ప్రత్యక్ష ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. మద్యం షాపును తొలగించే విధంగా జిల్లా కలెక్టర్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు కలుగజేసుకొని మద్యం షాపును తొలగించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఎక్సైజ్ డిఎస్పి ముందు ఆందోళన చేపడుతున్నటువంటి మహిళలను అక్కడకు వచ్చినటువంటి ఒక మందుబాబు అసభ్యకరంగా ఫోటోలు చిత్రీకరించి అసభ్యకర పదజాలంతో దూషించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు మహిళలు ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాచవరం వెంకటేశ్వర కాలనీ కుసుమే వారి పేట, చిన కుసుమేవారి పేట గ్రామాలకు చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో బకాయిలు చెల్లించని ప్రభుత్వం పై ఎందుకు కేసులు పెట్టకూడదు ? : ఎపి వ్య.కా.సంఘం



అనకాపల్లి :పలనాడు జ్యోతి: జిల్లావ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 52 కోట్లు ఉపాధి హామీ బకాయిలు తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కాశిపురం ముసిడి పల్లి గ్రామాల్లో ఉపాధి కూలిలతో కలిసి పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎప్రిల్ 1 నాటికి జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 52 కోట్లు బకాయిలు ఉన్నాయని తెలిపారు సకాలంలో బకాయిలు చెల్లించని సంబంధిత శాఖ పై కూలీలు కేసులు పెట్టుకునే అవకాశం చట్టంలో ఉందని అటువంటి అప్పుడు కూలీలు ఎందుకు ప్రభుత్వం పై కేసులు పెట్టకూడదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు ? ఆ పరిస్థితి రాక ముందే తక్షణమే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం కొత్త పనులకుగాను 7 రూపాయలు పెంచి ఉపాధి కూలీలు పండగ చేసుకోవాలని ప్రభుత్వ ప్రకటించడం విడ్డూరంగా ఉ ందన్నారు, మండుటెండలో పని చేస్తున్న కూలీలకు కనీసం టెంట్ సౌకర్యం కూడా కల్పించలేని నిస్సహాయ స్థితిలో ప్రభుత్వ ఉందన్నారు. గతంలో తట్టా గునపం పార మంచి నీళ్ళు ట్రావిలింగ్ సమ్మర్ ఎలవెన్సులు ఇచ్చేవారని అవి పూర్తిగా కట్ చేసి 7 రూపాయలు పెంచినట్లు ప్రకటించడం అన్యాయమన్నారు. ఉపాధి హామీ శాఖకు పవన్ కల్యాణ్ వంటి వ్యక్తులు మంత్రులు గా ఉండి కూలీలు కష్టాన్ని అర్థం చేసుకోకపోవడం విచార కరమన్నారు. ఉపాధి హామీ కి లక్ష కోట్లు ఉన్న బడ్జెట్ ను నరేంద్ర మోడీ ప్రభుత్వం దశలవారీగా 62 వేలు కోట్లు కు తగ్గించుకుంటూ వచ్చిందన్నారు. నిత్యావసర ధరలు వీపరీతంగా పెరిగి పోవడం కూలీలకు ఇచ్చే 307 రూపాయలు కూలి ఏ మూలకు సరిపోదన్నారు. 9 వారాలు నుండి బకాయిలు నేటికీ చెల్లించక పోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెటీరియల్ చార్జీలు వీపరీతంగా పెంచేసి కూలీల పొట్టగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేల కాడక పోవడంతో కూలీలు నీళ్ళు మోసుకొని పని చేస్తున్నారని గట్టి నేలకు అదనంగా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న బకాయిలు వెంటనే చెల్లించాలని బకాయిలు చెల్లింపులు చేయని ప్రభుత్వ పై ఎందుకు కేసులు పెట్టకూడదో సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా బకాయిలు వివరాలు తెలియజేశారు. అనకాపల్లి రూ.31389682 అచ్యుతాపురం రూ.7227847 బుచ్చయ్యపేట రూ.26915651 చీడికాడ రూ.22843501చోడవరం రూ.13757592 దేవరపల్లి రూ.17073173 గోలుగోండ రూ.23707220 కె కోటపాడు రూ.13814255 కశింకోట రూ.14994669 కోటవురట్ల రూ.31911310 మాడుగుల రూ.17230954 మాకవరపాలెం రూ.3220214 మునగపాక రూ.17378909 నక్కపల్లి రూ.29721773 నర్సీపట్నం రూ.21980624 నాతవరం రూ.17770837 పరవాడ రూ.8471920 పాయకరావుపేట 18557763 రాంబిల్లి 19486001 రావికమతం 27299700 రోలుగుంట 27361280 ఎస్ రాయవరం రూ.39584354 సబ్బవరం రూ.19429788 యలమంచిలి రూ.13694708 మొత్తం బకాయిలు రూ.51,38,05656 గా వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతకు గుండెపోటు.. సీపీఆర్ చేసి కాపాడిన ఎమ్మెల్యే

భద్రాచలం : భద్రాచలంలో గుండెపోటుతో ఆపస్మారక స్థితిలోకి వెళ్లిన కాంగ్రెస్ నేతను స్థానిక ఎమ్మెల్యే, డాక్టర్ తెల్లం వెంకట్రావు సీపీఆర్ చేసి రక్షించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరావు పర్యటన సందర్భంగా పార్టీకి చెందిన నేతలంతా భద్రాచలానికి వచ్చారు. ఈ సమయంలో ఒకరు ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలాడు. దీంతో అక్కడే ఉన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తక్షణమే స్పందించి సీపీఆర్ చేయడంతో ప్రాణాపాయం తప్పింది. అనంతరం ఆయన్ను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.



# పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి లోకేష్



మంగళగిరి రూరల్ (గుంటూరు) :పలనాడు జ్యోతి: బహిరంగ మార్కెట్ లో రూ.వెయ్యి కోట్ల విలువైన ఆస్తిపై పేద ప్రజలకు శాశ్వత హక్కు కల్పిస్తున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మన ఇల్లు-మన లోకేష్.. పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం మంగళగిరి డాన్ బాస్కో ఉన్నత పాఠశాల పక్కన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభలో యర్రబాలెం గ్రామానికి చెందిన 248 మంది పేద కుటుంబాలకు బట్టలు పెట్టి శాశ్వత ఇళ్ల పట్టాలు అందజేశారు. మొదట బక్కసం సంధ్య, పూర్ణచంద్రరావు దంపతులకు బట్టలు పెట్టి శాశ్వత ఇంటి పట్టా అందజేశారు. మధ్యాహ్నం నీరుకొండ గ్రామానికి చెందిన 99 కుటుంబాలు, మంగళగిరి రత్నాలచెరువుకు చెందిన 199 మంది కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందజేయనున్నారు. నేడు మొత్తం 546 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ %ా%. ' జీవితంలో మనం తీసుకున్న కొన్ని నిర్ణయాలు మనల్నే మార్చివేస్తాయి. 2019 ఎన్నికల్లో నేనొక నిర్ణయం తీసుకున్నా. నాకు పరిచయం లేని నియోజకవర్గంలో పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నా. ఆ నియోజకవర్గం పేరే మంగళగిరి. ఆనాడు అతి తక్కువ సమయం ఉన్నందున నేనెంటో మీకు తెలియదు, మీరేంటో నేను తెలుసుకోలేకపోయా. నేనొచ్చిన 20 రోజులకే ఎన్నికలు ముగిశాయి. 5,300 ఓట్ల తేడాతో ఆనాడు నేను ఓడిపోయా. ఓడిపోయిన రోజు బాధకలిగింది. రెండో రోజు నుంచి ఆ బాధ, ఆవేదన నాలో కసిపెంచింది. కష్టపడి మంగళగిరి ప్రజల మనస్సు గెలుచుకోవాలని ఆనాడు నిర్ణయించుకున్నా. ఏ మెజార్టీతో ఓడిపోయానో దానిపక్కన సున్నా పెట్టుకుని గెలవాలనే లక్ష్యంతో ఓడిపోయిన మరుసటి రోజు నుంచి మీకోసం పనిచేశా. 26 రకాల సంక్షేమ కార్యక్రమాలు అందజేశాం. ః అని అన్నారు. ః రెండున్నర దశాబ్దాల కల అయిన శాశ్వత ఇంటి పట్టాలు అందించాలని ఆనాడు ప్రజలు నన్ను కోరారు. మూడు విడతలుగా ఇంటి పట్టాలు అందిస్తామని చెప్పా. సులభంగా చేసే వాటిని ప్రభుత్వ నిర్ణయం మేరకు మొదటి విడతగా అందిస్తాం. ఎండోమెంట్ భూములు, రైల్వే భూముల విషయంలో కొంచెం సమయం పడుతుందని చెప్పా. అతి కష్టమైన పని కాలువ, అటవీ భూముల్లో నివసిస్తున్న వారికి పట్టాలు ఇవ్వడం. అందరితో చర్చించేందుకు రెండు, మూడేళ్ల సమయం పడుతుందని, కానీ నేను చేసి తీరతానని ఆనాడు హామీ ఇచ్చా. ' అని లోకేష్ అన్నారు.

" ప్రజాప్రభుత్వం ఏర్పడి 10 నెలలైంది. పది నెలల్లో మొత్తం ఎన్యూమరేషన్ చేశాం. ఇంటి కొలతలు తీశాం. అధికారులు, అన్ని పార్టీల నాయకులు వచ్చారు. కొలతలు తీసి వివరాలు కనుక్కున్నారు. తర్వాత నేనే స్వయంగా రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, గౌరవ ముఖ్యమంత్రి గారితో అనేకసార్లు చర్చించి, ఏకంగా కేబినెట్ కు తీసుకెళ్లి, కేబినెట్ ఆమోదం తెలిపిన తర్వాతనే ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. అందరూ ఒక్కసారి గుండెపై చేయిపెట్టి ఆలోచించాలి. గత రెండున్నర దశాబ్దాల కల ఇది. అనేక మంది నాయకులను మీరు కలిశారు. జిరాక్స్ ప్రింటింగ్ లకే ఎక్కువ ఖర్చు అయింది. అలాంటిది మేం కష్టపడి, మీ దగ్గర బాటిల్ నీళ్లు కూడా తాగకుండా, మీ కోసం కష్టపడి, అవినీతికి తావులేకుండా ఇళ్ల పట్టాలు ఇస్తున్నాం. మొదటి విడతలో మార్కెట్ లో రూ.వెయ్యి కోట్ల విలువైన ఆస్తిపై శాశ్వత హక్కు కూటమి ప్రభుత్వం అందజేస్తోంది. " అని అన్నారు.

" నాకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని ఆనాడే చెప్పా. వంద పడకల ఆసుపత్రి కోసం కేబినెట్ లో అడిగితే ఎవరూ కాదనలేకపోయారు. దానికి కారణం..మీరు నాకిచ్చిన మెజార్టీ. దేవాలయ అభివఅద్ధికి నిధులు అడిగితే కాదనలేకపోయారు. భూగర్భ డ్రైనేజీ, భూగర్భ గ్యాస్, భూగర్భ వాటర్.. చివరకు భూగర్భ కరెంట్ కూడా మంగళగిరిలో వచ్చే రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తాం. మీరు నాపైనా భరోసాతో గెలిపించారు. నాపై బాధ్యత పెట్టారు. అహర్నిశలు మీ గురించే ఆలోచిస్తున్నా. మీ తరపున పనిచేస్తున్నా. చేయాల్సిన అనేక కార్యక్రమాలు ఉన్నాయి. " అని లోకేష్ చెప్పారు.

మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది : లోకేష్

" ఓ వైపు సూపర్ సిక్స్ కార్యక్రమాలతో పాటు మంగళగిరిలో పార్క్ లు, చెరువుల అభివృద్ధితో పాటు కల్యాణ మండపాలు, జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్, హ్యాండ్ లూమ్ క్లస్టర్ ఏర్పాటుచేసి నేనిచ్చిన హామీలు నిలబెట్టుకుంటా. వంద పడకల ఆసుపత్రికి ఏప్రిల్ 13 న శంకుస్థాపన చేసి ఏడాదిలో ఏప్రిల్ 13, 2026న ప్రారంభిస్తాం. కూటమి ప్రభుత్వంలో మేం అందరం మీ కోసం వచ్చాం, మీకు సేవ చేసేందుకు వచ్చాం, మీకోసం పోరాడేందుకు వచ్చాం. అహర్నిశలు మీ కోసం కష్టపడతాం. మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. " అని తెలిపారు.

కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని బాబు గారికి చెప్పా : లోకేష్

" ఎన్నికలప్పుడు అందరం సర్వేలు చేస్తాం. సర్వేలో కుప్పం కంటే మంగళగిరి వెనుకబడి ఉంది. ఎంతపని చేశావు.. మంగళగిరి వెనుకబడి ఉందని బాబు గారు చెప్పారు. కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని బాబు గారికి చెప్పా. అప్పుడు ఎగతాళి చేశారు. కుటంబ సభ్యులం అందరం ఉన్నాం. మీరెప్పుడైతే మెజార్టీ చూపించారో, బాబుగారు డిసైడ్ అయిపోయి కష్టపడ్డారని ప్రశంసించారు. మీ దగ్గర నుంచి మిగతా నియోజకవర్గాలు నేర్చుకోవాలని చెప్పారు. దానికి కారణం మీరు నాపై చూపించిన ప్రేమ, అభిమానం. మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని పనిచేస్తానని చెప్పారు. " అని చెప్పారు.

# ఏపీబిఎస్ఎస్ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ముక్తినూతలపాటి వాసు



ఒంగోలు :పలనాడు జ్యోతి: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య కొత్తగా నూతన కార్యవర్గం ఎంపికయింది. గడచిన 25 సంవత్సరాల నుండి బ్రాహ్మణ సేవా సమాజం కొరకు అనేక రకమైన విశేషమైన సేవా కార్యక్రమాలు చేస్తూ బ్రాహ్మణ సమాజం నుండి మన్ననలను పొందిన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య కొత్తగా నూతన కార్యవర్గ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర ప్రచార కమిటీలో కార్యదర్శిగా ఒంగోలు పట్టణానికి చెందిన ముక్తినూతలపాటి శ్రీనివాసరావు (వాసు) ని నియస్తున్నట్టు రాష్ట్ర బాధ్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులుగా కోనూరు సతీష్ శర్మ, కార్యదర్శిగా హెచ్ కె మనోహరరావు, కోశాధికారిగా పులిపాక సుబ్బారావు లు ఏకగ్రీవంగా ఎన్నికయి ఈ నెలలో 15వ తారీఖున కార్యవర్గ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సంఘ సీనియర్ సభ్యులు, మార్కాపురం పట్టణ ప్రముఖ పురోహితులు రెంటచింతల మధుసూదన శర్మ, బ్రాహ్మణ సేవా సమితి కార్యవర్గ సభ్యులు, ఒంగోలు మరియు బ్రాహ్మణ ప్రముఖులు వాసుకి తమ అభినందనలను తెలియజేశారు.

# మినీ ట్రక్కు గుద్దటంతోమృత్యువుతో పోరాడి ప్రాణం విడిచిన సింగోతు శ్రీను





ఉలవపాడు ఏప్రిల్ 4 పలనాడు జ్యోతి ఉలవపాడు మండలం బుధవారం రాత్రి 8 గంటల సమయంలో సింగోతు శ్రీను , వయసు 28 సంవత్సరాలు , కులం పల్లె కారులు , కరేడు చైతన్య నగర్ హై స్కూల్ రోడ్డు వద్ద నుండి కొత్త పల్లె పాలెం పోవడానికి తన స్నేహితులతో కలిసి ఆగి ఉన్న మోటార్ సైకిల్ ఎక్కుతున్న క్రమంలో అదే మార్గంలో కరేడు నుండి కొత్త పల్లె పాలెం వెళుతున్న మినీ ట్రక్కు ఆటో డ్రైవర్ తన వాహనాన్ని అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా హారన్ కొట్టకుండా నడుపుకుంటూ వచ్చి శ్రీనును వెనుక వైపు నుండి బలంగా గుద్దగా శ్రీను రోడ్డుపై పడి స్పృహ కోల్పోయినాడు. శ్రీనును చికిత్స నిమిత్తం గుంటూరులోని లలిత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నందు చేర్పించగా డాక్టర్ ఎంత చికిత్స చేసినను అతనిని బతికించడం కష్టము అని చెప్పేసరికి శ్రీను యొక్క కుటుంబ సభ్యులు శీనుని స్వగ్రామానికి అంబులెన్స్ లో తీసుకుని వస్తూ ఉండగా శుక్రవారం తెల్లవారుజామున 06:30 గంటల సమయంలో ఉలవపాడు దగ్గరికి వచ్చేసరికి శ్రీను మృతి చెందాడు మృతుడి తండ్రివెంకట రమణయ్య ఉలవపాడు పోలీస్ స్టేషన్కు వచ్చి రిపోర్ట్ ఇవ్వగా ఉలవపాడు ఎస్సై కె.అంకమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు.

# వెలిగండ్ల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ



ప్రకాశం : వెలిగండ్ల పోలీస్ స్టేషన్ ను గురువారం ఉదయం తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి అనంతరం స్టేషన్లోని రికార్డ్స్ ను పరిశీలించి కేసుల నమోదు వాటి యొక్క స్థితి గతులను తెలుసుకుని పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ రోజు ఉదయం పోలీస్ స్టేషన్ను సందర్శించిన జిల్లా ఎస్పీ గారు ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్లోని పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, స్టేషన్ పనితీరుతో పాటు, స్టేషన్ పరిధిలో ఏలాంటి నేరాలు జరుగుతాయి. ఎంత మంది చెడు నడతగలిగిన వారు వున్నారు. స్టేషన్ సిబ్బంది మొదల్కైన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా మరింత సమర్ధవంతంగా పనిచేయాలని, ఫిర్యాదులుపై వేగంగా స్పందించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, నేరాల నియంత్రణలో నిరంతరం అప్రమత్తంగా వుండాలని జిల్లా ఎస్పీ సూచించారు.

ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతూ ముందస్తు సమాచారాన్ని సేకరించాలన్నారు. ప్రజలకు చట్టాల మీద, శక్తి యాప్, క్రికెట్ బెట్టింగ్, సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీల్లో భాగంగా అక్కడ పనిచేస్తున్న సిబ్బంది అందరితో కలిసి కూర్చుని తేనీరు సేవిస్తూ విది నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉన్నది, కుటుంబ నేపథ్యం అనారోగ్య సమస్యలు ఏదైనా ఉన్నది అడిగి తెలుసుకున్నారు. పోలీస్ సిబ్బందికి హెల్మెట్ లను అందచేశారు. పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యారుదలపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని సిబ్బందికి సూచించారు.

విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలి: ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్

వెలిగొండ లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలోని విద్యార్థినిలతో జిల్లా ఎస్పీ గారు ఇంట్లో, పాఠశాలల్లో, వీధుల్లో, పొరుగువారితో ఎదురయ్యే వేధింపులు అసభ్య ప్రవర్తన గురించి నిర్భయంగా తల్లిదండ్రులకు తెలియచెప్పి వారి నుండి మొదట రక్షణ పొందాలని తెలిపారు. ఎలాంటి వాటిని నేరంగా పరిగణిస్తాము, ఎదుటివారు మనతో మెలిగే విధానం బట్టి వారు ఏ విధమైన ఆలోచనతో మనతో ప్రవర్తిస్తున్నారు?, మన శరీరాన్ని తాకే విధానం బట్టి గుడ్ టచ్- బాడ్ టచ్ అంటే ఏమిటి, నేర ప్రవృత్తి కలిగి మనతో మెలుగుతున్నారా? లేదా మంచి ఆలోచనతో మనతో ఉంటున్నారా?, ఏ విధంగా స్పర్శను బట్టి అంచనా వేయవచ్చు అనేదానిపై వివరంగా తెలియజేశారు. అంతేకాకుండా చదువుకునే ప్రాంతంలో, బంధువుల ఇళ్ల వద్ద, మన చుట్టుపక్కల ప్రాంతాలలో మనతో అసభ్యంగా ప్రవర్తించేవారు ఎవరు, వారి నుండి మనల్ని మనం ఏ విధంగా రక్షించుకోవాలి, అలా ఎవరైనా మనపై దాడికి పాల్పడితే పోలీసుల నుండి రక్షణ ఏ విధంగా పొందాలి అనే అంశాలపై జిల్లా ఎస్పీ గారు అవగాహన కల్పించారు. మీరు ఎదుర్కొంటున్న సమస్యను ధైర్యంగా చెప్పినప్పుడే పూర్తి భద్రత అందించగలమని విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపారు.

సామాజిక మాధ్యమాల వినియోగం పెరుగుతున్న కొద్దీ అంతే వేగంగా సైబర్ నేరాల వలల్లో చిక్కుకుంటున్నారన్నారు. సమస్య వస్తే కుంగిపోకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని సమస్య చిన్నదైనప్పటికీ తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ, వారి యొక్క సహాయం తీసుకోవాలని, దుర్బుద్ధితో కపట మాటలు చెప్పి, అవకాశం తీసుకునే వారి పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని, మాటల ప్రలోభాలకు గురికాకుండా చదువుపై దృష్టి కేంద్రీకరించాలని మరియు క్రీడలలో కూడా రాణించాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. స్పోర్ట్స్ విద్యార్థినిలకు స్పోర్ట్స్ డ్రెస్ ను జిల్లా ఎస్పీ గారు వారికి అందించారు. ఉపాధ్యాయులకు విద్యార్థుల పట్ల తీసుకోవలసి జాగ్రత్తలను సూచించారు.జిల్లా ఎస్పీ గారు వెంట కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, పామూరు సీఐ భీమా నాయక్, సియస్ పురం పురం ఎస్సై సుమన్, కస్తూర్బా గాంధీ బాలికల ప్రిన్సిపాల్ సుశీల,ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ఉన్నారు.

# గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడండి.



క్రోసూరు పలనాడు జ్యోతి ఏప్రిల్4. మండల కేంద్రమైన క్రోసూరు లోని మండలం పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఎంపీపీ పెరుమాళ్ళపల్లి కోటయ్య ఆధ్వర్యంలో 25 -26 కు సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో త్రాగునీటి సమస్య లేకుండా అధికారులు తన చర్యలు తీసుకోవాలని కోరారు. కొన్ని అభివృద్ధి కార్యక్రమాలపై అజెండా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, సర్పంచులు ఎంపీటీసీలు,అధికారులు పాల్గొన్నారు.

# పరిష్కారానికి నోచుకోని తాగునీటి సమస్య



కె.గంగవరం :పలనాడు జ్యోతి: వేసవిలో తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎన్నో ఏళ్లుగా సమస్య పరిష్కారం కావడం లేదని పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు మండల సర్వసభ్య సమావేశంలో ధ్వజ మెత్తారు. కె.గంగవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపిపి పంపన నాగమణి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పాతకోట సర్పంచ్ మల్లిడి వెంకటరావు మాట్లాడుతూ ప్రతి ఏటా పాతకోటకు త్రాగునీటి కష్టాలు తప్పడం లేదని, గ్రామస్తులు దీనిపై ఎన్నిసార్లు చెప్పినా సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. అదేవిధంగా కూళ్ల గ్రామంలోనూ త్రాగేందుకు నీరు పనికి రావడం లేదని, గ్రామంలో జలజీవన్ మిషన్ పనులు మొదలై రెండేళ్లయిన పూర్తి కాలేదని, వాటర్ ట్యాంక్ నిర్మించలేదని గ్రామ సర్పంచ్ చిల్లే నాగేశ్వరరావు అధికారులు నిలదీశారు. ఎర్ర పోతవరంలో ఎస్సీ కాలనీ, పంపన వారి పాలెం, కుడుపూరు కొంపలు, జంగమ కాలనీలో మంచినీటి సరఫరాలేదని పైప్ లైన్లు పునరుద్ధరించలేదని, గ్రామ సర్పంచ్ పిల్లి రాంబాబు తెలిపారు. కుందూరుకు రూ.75 లక్షలు కేటాయించిన నేటికీ పనులు పూర్తిగా లేదని సర్పంచ్ సత్యానందం తెలిపారు. సుందరపల్లి, కుందూరు, అముజూరు, ఉడుముడి, మసకపల్లి, తామరపల్లి, కుడుపూరు,వంటి అనేక గ్రామాల్లో మంచినీటి సమస్య పరిష్కరించాలని ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు సభలో డిమాండ్ చేశారు. దీనిపై ఆర్డబ్ల్యూఎస్ జెఇ రాహుల్ మాట్లాడుతూ మంచినీటి సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారులతో కలిసి కషి చేస్తామన్నారు. అదే విధంగా జలజీవన్ మిషన్ పనులను కాకినాడకు చెందిన విబి కన్స్ట్రక్షన్స్ కంపెనీ చేపట్టిందని వారు పనులను నత్త నడకన కొనసాగిస్తున్నారు అన్నారు. అదేవిధంగా మండల పరిషత్ నుంచి అత్యవసర నిధులు రూ.2 లక్షలు కేటాయించాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఈ నిధులతో ట్యాంకుల ద్వారా శివారు ప్రాంతాలకు మంచినీళ్లు సరఫరా చేస్తామన్నారు. సభలో వ్యవసాయ శాఖ అధికారి బలుసు రవి దాల్వా పంటలు కోతకు సిద్ధమయ్యాయని కొన్నిచోట్ల సాగునీటి సమస్యలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎఇ, గృహ నిర్మాణ శాఖ ఎఇ తదితరులు ప్రసంగించారు. సమావేశంలో జడ్పిటిసి సభ్యురాలు ఓబులనేని వరలక్ష్మి, ఎంపిడిఒ ఎన్. శ్రీనివాసు, డిప్యూటీ తహశీల్దార్, మండల ఉపాధ్యక్షులు దూడల నాగేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ కార్యదర్శులు సమావేశంలో పాల్గొన్నారు. రూ.2 లక్షలు మంజూరుకు సభ ఆమోదం వేసవిలో మంచినీటి అవసరాలు తీర్చేందుకు ఆర్డబ్ల్యూఎస్ శాఖకు మండల పరిషత్ నుంచి రూ.2లక్షలు చెల్లించేందుకు ఆమోదం తెలిపింది.

# నారా లోకేష్ కి ప్రత్యేకమైన అభినందనలు - మైలా వెంకట రామరాజు

## టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా శ్రేణులు





పలనాడు జ్యోతి - చేబ్రోలు: గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం పరిధిలోని అన్ని గ్రామాలలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమలు భారీ సంఖ్యలో జరిగాయి.మంత్రివర్యులు నారా లోకేష్ ప్రవేశపెట్టిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం ప్రతి కార్యకర్త తన కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ సౌకర్యం తీసుకురావడం చాలాగర్వకారణమని ఏమైనా ప్రమాదం జరిగిన ఎడల తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నటువంటి కార్డును ఉపయోగించుకొని ఐదు లక్షల రూపాయలు వారి కుటుంబానికి ఉపయోగం ఉండేందుకు భరోసాను కల్పించినందుకు తెలుగుదేశం పార్టీ తరఫున టిడిపి చేబ్రోలు మండలం అధ్యక్షుడు మైలా వెంకటరామరాజు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. సభ్యత్వ కార్డులు అందజేసిన చేబ్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైలా వెంకట రామరాజు,ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మినారాయణ,జిల్లా తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి పుతుంబాక వెంకటరావు,చేబ్రోలు నీటిసంఘం అధ్యక్షులు సోమన పేరయ్య.

పలనాడు జ్యోతి
తెలుగు దినపత్రిక
శనివారం.05.04.2025

# ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటిద్దాం






పలనాడు జ్యోతి: బెల్లంకొండ ఏప్రిల్4 బెల్లంకొండ మండలంలోని మనసుల్తపాలెం గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ అనంతలక్ష్మి మాట్లాడుతూ, అధిక నత్రజని ఎరువుల వాడకం వల్ల భూసారతా తగ్గిపోతుందని, రసాయనిక ఎరువులపై ఆధారపడకుండా ప్రకృతి వ్యవసాయ విధానాలను అనుసరించాలన్నారు. మట్టిని సంరక్షించుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన పంటలు పండించేందుకు ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రకృతి వ్యవసాయాన్ని అమలులోకి తేవడం వల్ల భూమి ఆరోగ్యంగా ఉండటంతో పాటు రైతుల ఆదాయం పెరుగుతుందని,అంతేకాకుండా ప్రకృతి వ్యవసాయ విధానంతో పండించిన ఆహారాన్ని తీసుకోవడం వలన ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని అనంతలక్ష్మి తెలిపారు. పిఎండిఎస్ అనగా (ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) అంటే 30 రకాల విత్తనాలు నవధాన్యాలు తొలకరి వర్షాలకంటే ముందుగానే భూమిలో జల్లుకోవడంవలన భూమిలోనిసూక్ష్మజీవులుఅభివృద్ధిచెంది భూసారాన్ని పెంచడంతో పాటు నేలకు కావాల్సిన పోషకాలను అందిస్తుంది. ఈ కార్యక్రమంలో కమ్యూనికేషన్ ఇంటర్న్ నిర్మల్, బ్లాక్ యాంకర్ దేవరాజ్, వై ఆర్ ఎఫ్ ధనలక్ష్మి, యూనిట్ ఇంచార్జ్ తిరుపతమ్మ, ఐ సి ఆర్ పిలు సత్యనారాయణ, నాగమల్లేశ్వరరావు, నరసింహారావు, పద్మావతి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశ్వరి కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# ద్వేస్తంభ శిఖర ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా పాల్గొన్న వెన్న సాంబశివరెడ్డి





పలనాడు జ్యోతి: బెల్లంకొండ ఏప్రిల్ 4 బెల్లంకొండ మండలం కేతవరం గ్రామంలో శ్రీ వజ్ర లక్ష్మీనరసింహస్వామి ద్వేస్తంభ శిఖర ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ వెన్న సాంబశివ రెడ్డి పాల్గొన్నారు అనంతరం.రోహిణి నక్షత్ర యుక్త వృషభ లగ్న పుష్కరాశమున ఉదయం 9 గంటల 19 నిమిషాలకు. విమాన శిఖర కలిసా. జీవద్వజ. నాగేంద్రుడు. ఆంజనేయ. ఉగ్ర నరసింహ. గరుడ ఆల్వార్. స్వామివారి శంకు చక్ర నామములు స్వామివారి పాదాలు ఆలయానికి సంబంధించిన బలిపీఠములు ప్రతిష్ట మహోత్సవం జరిగినది.ఈ కార్యక్రమంలో మాజీ యార్డ్ చైర్మన్ వెన్న సాంబశివరెడ్డి. దేవదాయ ధర్మాదాయ శాఖ కార్య నిర్వ హానిధికారి ఏ వెంకటేశ్వర రెడ్డి. వజ్ర నరసింహ ఆలయ అభివృద్ధి ట్రస్ట్ చైర్మన్. పాశం నరసింహారెడ్డి గ్రామ ప్రజలు భక్తులు స్వామివారి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు తదనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు

# ప్రజా దర్బార్ లో పాల్గొన్న జనసేన నాయకుడు



పలనాడు జ్యోతి: బెల్లంకొండ ఏప్రిల్ 4 బెల్లంకొండ మండలం వెంకటాయపాలెం రోడ్డు గురించి జనసేన నాయకుడు శెట్టి సింగరయ్య . పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో ప్రజా దర్బారు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు శెట్టి సింగరయ్య. వెంకటాయపాలెం రోడ్డు గురించి పెదకూరపాడు నియోజవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తో చర్చించడం జరిగింది మా గ్రామంలో రోడ్డు లేక చాలా ఇబ్బందులు పడుతున్నాం మా గ్రామం మీద కనికరించి మాకు రోడ్డు వేయవలసిందిగా కోరుచున్నాము భాష్యం ప్రవీణ్ మంచి హృదయంతో స్పందించి తప్పకుండా వెంకటాయపాలెం రోడ్డు వేస్తానని చెప్పారు రోడ్డు వేసిన తర్వాతే వెంకటయ్యపాలెం వస్తానని హామీ ఇచ్చారు

# మాచవరం మొర్జంపాడు ఆధార్ క్యాంపులను పరిశీలించిన ఎంపీడీవో వెంగళరావు





మాచవరం పలనాడు జ్యోతి: ఏప్రిల్ 4. మాచవరం మండలంలోని మాచవరం మొర్జంపాడు గ్రామ సచివాలయాల్లో గురువారం ఆధార్ నమోదు కేంద్రాలను ఎంపీడీవో వెంగళరావు పరిశీలించారు ఈ ఆధార్ నమోదు కేంద్రం ఈనెల 5వ తేదీ వరకు మొదట విడతగా నిర్వహిస్తామన్నారు అలాగే రెండో విడత ఎనిమిదో తేదీ నుండి 11వ వరకు నిర్వహిస్తున్నామని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంపీడీవో సూచించారు కొత్త ఆధార్ కార్డు కొరకు తో పాటు ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు బయోమెట్రిక్ ద్వారా కొత్త ఆధార్ కార్డులను ఈ కేంద్రాల్లో నమోదు చేస్తున్నారన్నారు మొర్జంపాడు దిల్షా బేగం లక్ష్మి డిజిటల్ అసిస్టెంట్ల ఆధ్వర్యంలో ఈ ఆధార్ క్యాంప్ కొనసాగుతున్నాయి అన్నారు

# గ్రామాల్లో వివాదాలకు పాల్పడితే బైండోవర్ కేసులు నమోదు చేస్తాం. తా హసిల్దార్ నాగమల్లేశ్వరరావు





మాచవరం పలనాడు జ్యోతి: ఏప్రిల్ 4. మాచవరం మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు వివాదాలకు పాల్పడితే బైండోవర్ కేసులు నవోదు చేస్తారని తాసిల్దార్ నాగమల్లేశ్వరరావు హెచ్చరించారు. మాచవరం మండలం మొర్జంపాడు గ్రామంలో ఒక స్థలం వివాదంలో ఇది వర్గాలవారుపై కేసులు నమోదు చేసి బైండెవర్ చేసి మాచవరం పోలీసులు తా హసిల్దార్ ఎదుట హాజరు పరిచారు గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవనం కొనసాగించాలని ఆయన సూచించారు

# స్వయం సహాయక సంఘాలకు వార్షిక అప్పులపై శిక్షణా తరగతులు. ప్రాజెక్టు డైరెక్టర్ ఝాన్సీ రాణి




మాచవరం పలనాడు జ్యోతి: ఏప్రిల్ 4. స్వయం సహాయక సంఘాలకు వార్షిక అప్పులు మరియు జీవనోపాదుల ప్రణాళిక తయారు చేయడం పై మాచవరంలో గురువారం మండల సమైక్య కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాజెక్టు డైరెక్టర్ ఝాన్సీ రాణి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025 2026 సంవత్సరానికి సంబంధించినటువంటి స్వయం సహాయక సంఘాల ప్రణాళిక తయారుచేటి యాపుల ద్వారా సమాచారం ఎలా చేయాలో అందరికీ వివరించారు సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయాలని ఆయన కోరారు ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా సమీక అధ్యక్షులు కోయా రజిని డీపీఎం హనుమాన్ నాయక్ ఏపీఓ జిల్లా యాంకర్ పర్సన్ శివకుమార్ సిసిలు సీతారామయ్య నాగరాజు రామారావు ఎల్సీలు ఆచారి అకౌంటెంట్ మరియు యానిమేటర్లు అధికారులు పాల్గొన్నారు

# పనులు చూపరు.. చేసిన పనికి కూలివ్వరు..

అమరావతి :పలనాడు జ్యోతి: తాము ఉపాధి హామీ పనులను గతంలో చేసినా ప్రస్తుం జాబ్ కార్డులు యాక్టీవ్‌గా లేవంటూ పనులు కల్పించడం లేదని అమరావతిలోని ఉపాధి హామీ కూలీలు వాపోతున్నారు. కూలీల సమస్యలపై వ్యవసాయ కార్మిక సంఘం చేపట్టిన బైక్ యాత్ర గురువారం అమరావతిలో పర్యటించింది. ఈ సందర్భంగా కూలీలు తమ సమస్యలను బైక్ యాత్ర బృందం ఎదుట ఏకరువు పెట్టారు. జాబ్ కార్డులు తొలగించడంతో పనులకు వెళ్లలేక, ఉపాధి దొరక్క ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు.

# మాచవరం మండలంలో 65 శాతం ఇంటి పన్ను వసూళ్లు

## ఏప్రిల్ 10 కల్లా నూటికి నూరు శాతం వసూలు చేస్తాం



మాచవరం పలనాడు జ్యోతి: ఏప్రిల్ 4. మాచవరం మండలంలోని 15 గ్రామాల్లో 65 శాతం ఇంటి పన్ను వసూళ్లు చేశామని ఎంపీడీవో వెంగళరావు గురువారం తెలిపారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 10వ తేదీ వరకు ఇంటింటికి తిరిగి మిగతా ఇంటి పన్ను కూడా వసూలు చేసి నూటికి నూరు శాతం పన్ను వసూలు కార్యక్రమం చేపడతామన్నారు బిల్ కలెక్టర్లు కూడా ప్రతి ఇంటికి తిరిగి పన్ను వసూలు చేయాలన్నారు ఇందుకుగాను ప్రజలు కూడా సహకరించాలని ఆయన సూచించారు

# రేషన్ డీలర్ల వద్ద లిస్టులో పేరు ఉంటేనే ఈ కేవైసీ చేయించుకోవాలి. డిటి. కీర్తి సుదా స్రవంతి.



మాచవరం పలనాడు జ్యోతి: ఏప్రిల్ 4. రేషన్ డీలర్ల వద్ద లిస్టులో పేరు ఉంటేనే ఈ కేవైసీ చేయించుకోవాలని సివిల్ సప్లై అధికారి డిప్యూటీ తా హసిల్దార్ కీర్తి సుధా స్రవంతి తెలిపారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ కేవైసీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెలాఖరు వరకు కొనసాగుతుందని ఇది గమనించి రేషన్ కార్డు కలిగిన వారు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని ఆమె సూచించారు

# పిన్నెల్లి గ్రామానికి నూతన ఆర్టీసీ సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే యరపతినేని



మాచవరం పలనాడు జ్యోతి: ఏప్రిల్ 4. మాచవరం మండలం పిన్నెల్లి గ్రామానికి పల్లె వెలుగు నూతన సర్వీసును గురజాల ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు గురువారం ప్రారంభించారు. గతంలో ఈ గ్రామంలో నాలుగు సర్వీసులు తిరిగేయని గ్రామాల్లో అరాచక శక్తులు వల్ల బస్ సర్వీస్ నిలిచిపోయిందని తిరిగి గ్రామ అభివృద్ధికి కృషి చేసేందుకు ప్రజల ఇబ్బందులు గమనించి గురజాల శాసనసభ్యులు ఎరపతినేని శ్రీనివాసరావు ఈ గ్రామానికి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను సూచించారు వెంటనే స్పందించిన ఆర్టీసీ అధికారులు గురువారం నుండి ఈ సర్వీస్ ని ప్రారంభించారు పెండ్లి గ్రామానికి రెండుసార్లు ఈ బస్ సర్వీస్ కొనసాగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు

# ప్రమాదమని తెలిసినా ప్రయాణం తప్పదు. ఒకే ట్రాక్టర్ పై 40 మంది కూలీలు



మాచవరం పలనాడు జ్యోతి: ఏప్రిల్ 4. మాచవరం మండలంలోని పలు గ్రామాల్లో మిరపకాయల కోతలు సీజన్ కావడంతో కూలీలను నిబంధనలకు విరుద్ధంగా ట్రాక్టర్ పై 30 నుంచి 40 మంది వరకు ఎక్కించి ప్రయాణం కొనసాగిస్తున్నారు. గతంలో కొన్ని గ్రామాల్లో ట్రాక్టర్లు ప్రమాదవశాత్తు తిరగబడి పలువురికి గాయాలతో పాటు మృతి చెందిన సంఘటన కూడా ఉన్నాయి అయితే నిబంధనలకు విరుద్ధంగా ఈ ట్రాక్టర్లు పై కూలీలు ఈ విధంగా ప్రయాణం చేయటం ప్రమాదం అని తెలిసిన బ్రతుకుతెరువు కోసం కూలి పనులు చేసుకునేందుకు తప్పవని నేరుగా కూలీలు అంటున్నారు అయితే ఏదైనా సంఘటన జరిగినప్పుడు స్పందించే పోలీసులు ముందుగానే దీనిని అరికడితే ప్రమాదాలు జరగకుండా ఉంటాయని పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి ట్రాక్టర్ల యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించి వాహనాలు తనిఖీలు చేయాలని ప్రజల కోరుతున్నారు

# 2 లక్షల విలువైన ట్రాన్స్ఫార్మర్ లో రాగి తీగల చోరి




ఆలమూరు (కోనసీమ) :పలనాడు జ్యోతి: ఏప్రిల్ 4 మండలంలోని జన్నాడ గ్రామ పరిధి లంక పొలాల్లో గోదావరి నది ఏటిగట్టు సమీపాన రైతుల మోటార్లకు విద్యుత్ సరఫరా కోసం ట్రాన్స్కో ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్లో బుధవారం అర్ధరాత్రి రాగి తీగలు చోరీకి గురైనట్లు స్థానిక రైతులు తెలిపారు. ఆ పరిసర ప్రాంతాల్లో వ్యవసాయ పంట పొలాలకు సాగునీరు అందించేందుకు 25 కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఆ శాఖ అధికారులు ఇటీవల నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారన్నారు. అయితే గురువారం ఉదయం వచ్చేసరికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్తు సరఫరాను నిలిపివేసి ట్రాన్స్ఫార్మర్ ను ధ్వంసం చేసి దానిలోని రాగి తీగలను చోరీ చేసినట్లు గుర్తించమన్నారు. ఈ ట్రాన్స్ఫార్మర్ సుమారు 2 లక్షల రూపాయల విలువ ఉంటుందని స్థానిక లైన్మెన్ తెలియజేశారు. దీనిపై సంబంధిత అధికారులు, పోలీస్ సిబ్బంది తగు చర్యలు తీసుకుని, ఆ ప్రదేశంలో మరొక ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని రైతులు కోరుచున్నారు.

పలనాడు జ్యోతి
RNI No. APTEL/2023/86199
తెలుగు దినపత్రిక



# సంపాదకీయం

## ఇకనైనా బుద్ధొస్తుందా?

శ్ర కూల్చివేతపై భారత సర్వోన్నత న్యాయస్థానం ఈనెల 1వ తేదీన ఇచ్చిన తీర్పు ఉత్తరప్రదేశ్‌లోని బుల్డోజింగ్ ప్రభుత్వానికి గట్టి చెంపదెబ్బ. ప్రయాగరాజ్‌లో ఇళ్ళ కూల్చివేత బాధితులకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున నష్టపరిహారం ఆరు వారాల్లో చెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశించటం మంచి పరిణామం. "ఈ దేశంలో చట్టాలు, నియమ నిబంధనలు ఉన్నాయి. వాటిని కాలదన్ని కూల్చివేతలకు పాల్పడడం అమానవీయం. నివాస గృహలను కూల్చివేయడం ఒక ఫ్యాషన్‌గా మారకూడదు." అని జస్టిస్ అభయ్ ఓక్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం చీవాట్లు పెట్టింది. యోగి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఇలా తలంటడం ఇదే మొదటిసారి కాదు.బుల్డోజింగ్ అన్యాయాన్ని తలకెత్తుకున్న ప్రతిసారీ మొట్టికాయలు వేస్తూనే ఉంది. అయినా, బుద్ధి తెచ్చుకోని బిజెపి ప్రభుత్వం అదే అనాగరిక ధోరణిని తమ పార్టీ ఏలుబడిలో ఉన్న ఇతర రాష్ట్రాలకూ పాకించింది. దీనిపై గతంలో సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగించే ప్రతీకార ధోరణికి స్వస్తి చెప్పాలని, అధికారులే న్యాయమూర్తుల పాత్ర పోషించటం సరైంది కాదని స్పష్టం చేసింది. అక్రమ నిర్మాణాల పట్ల వ్యవహరించాల్సిన విధివిధానాలను కూడా ప్రకటించి, అవి దేశం మొత్తానికి వర్తిస్తాయని చెప్పింది. బిజెపి పాలకులు వాటిని బేఖాతరు చేసి, ఇష్టారాజ్యంగా వ్యవహరించటం దారుణం.

ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ నేతృత్వాన ఉన్న కాషాయ ప్రభుత్వం తొలుత ఈ బుల్డోజర్ విధ్వంసానికి తెర లేపింది. రాజకీయ భిన్నాభిప్రాయం కలిగి ఉన్నవారిపైనా, తమకు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేసిన వారిపైనా బుల్డోజర్‌ను ఒక అధికారిక ఆయుధంగా మార్చుకుంది. 'మీ ఇళ్లపైకి బుల్డోజర్లు పంపిస్తాం... జాగ్రత్త!' అని పలువురు బిజెపి నాయకులు నిరసనకారులను బెదిరించడం రివాజుగా మారిపోయింది! ముఖ్యంగా ఒక మతాన్ని లక్ష్యంగా పెట్టుకొని కూల్చివేతల దుర్మార్గం ఉత్తరప్రదేశ్, హర్యానా, ఢిల్లీ, రాజస్తాన్, మధ్యప్రదేశ్, త్రిపుర, అస్సాం, మహారాష్ట్ర తదితర బిజెపి పాలిత రాష్ట్రాల్లో కొనసాగుతోంది.

2021లో ప్రయాగరాజ్‌లో అతీక్ అహ్మద్ అనే గ్యాంగ్‌స్టర్‌ని ఎన్‌కౌంటర్ చేశారు. తరువాత అతడి ఆక్రమిత ఆస్తులంటూ ఒక స్థలంలో ఉన్న ఇళ్లను ఏకపక్షంగా బుల్డోజర్లతో కూల్చేశారు. బాధితులు అలహాబాద్ హైకోర్టును ఆశ్రయిస్తే, కూల్చివేత సరైందేనంటూ బుల్డోజింగ్‌ని సమర్థించింది. దీంతో, వారు సుప్రీంకోర్టు మెట్లెక్కారు. అక్కడి ధర్మాసనం కేసును సాకల్యంగా విచారించి, బాధితులకు బాసటగా నిలిచింది.

చట్టవ్యతిరేకమైన, రాజ్యాంగ విరుద్ధమైన బుల్డోజింగ్‌ని ఒక సంస్కృతిగా మార్చే ప్రయత్నం చేస్తోంది బిజెపి.కండ కావరంతో బాధితులకు నిలువ నీడ లేకుండా చేయడమే కాదుబీ తన పరివార శక్తులతో ఆ బాధితులకు వ్యతిరేకంగా ద్వేషాన్ని రెచ్చగొడుతోంది. ఈ నీచ రాజకీయాన్ని విమర్శిస్తూ అనేక ప్రజాస్వామిక సంస్థలూ, పార్టీలూ నిరసన గళం వినిపిస్తున్నాయి. పార్లమెంటులో సిపిఎం సభ్యులూ, ఇతరులూ గట్టిగా మాట్లాడారు. అయినా, బిజెపి తన కక్షపూరిత విధానాన్ని వదులుకోలేదు. ఎన్‌ఆర్‌సి %-% సిఎఎ నిరసనల్లో పాల్గొన్న వారిని, వివిధ సందర్భాల్లో పాలకపక్షానికి వ్యతిరేకంగా ర్యాలీలు జరిపిన వారిని లక్ష్యంగా పెట్టుకొని వారి నివాసాలను కూల్చివేసింది. ఇటీవల స్టాండింగ్ కమెడియన్ కునాల్ కమ్రాపైనా కాషాయ శక్తులు ఇలాగే విరుచుకుపడ్డాయి. ఆయన కార్యక్రమాలు నిర్వహించే ముంబైలోని స్టుడియోను కూల్చివేశారు. అదే రాష్ట్రంలో ఫిబ్రవరి 23న ఒక బాలుడు తన ఇంట్లో క్రికెట్ మ్యాచ్ చూస్తూ, పాకిస్తాన్ అనుకూల నినాదాలు చేశాడంటూ స్థానికులు ఆరోపిస్తే, ఆగమేఘాల మీద ఆ బాలుని తల్లిదండ్రులను పోలీసులు అరెస్టు చేశారు. వారు కస్టడీలో ఉండగానే, వారి ఇంటిని, దుకాణాన్ని, కూల్చేశారు. నేరారోపణ, నిరూపణ, శిక్ష నిర్ధారణ వంటివి ఒక క్రమపద్ధతిలో జరగాలని, నేరారోపణ చేసినవాళ్లే తీర్పును వెలువరించి, శిక్షలు అమలు చేయడం నేరం అవుతుందని గత నవంబరులోనే సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. దానికి అనుగుణంగానే తాజాగా తీర్పును వెలువరించటం హర్షణీయం. భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందటమే లక్ష్యంగా బరి తెగిస్తున్న బుల్డోజింగ్ పాలకులకు ఈ తీర్పు కనువిప్పు కావాలి.

## బకాయిలివ్వాలంటూ .. నోట్లో గడ్డి పెట్టుకొని కూలీల వినూత్న నిరసన



చీడికాడ (అనకాపల్లి) :పలనాడు జ్యోతి: పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని కోరుతూ మండలంలోని చీడిపల్లి పంచాయతీలో శుక్రవారం ఉపాధి హామీ కూలీలు నోట్లో గడ్డి పెట్టుకోని వినూత్నమైన రీతిలో అందోళన చేపట్టారు. వీరికి మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న రూ.53 కోట్లు ఉపాధి హామీ బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. 9 వారాల నుండి బకాయిలు చెల్లింపులు చేయకపోతే కూలీలు గడ్డి తిని బతకాలా ? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్రిల్ 1 నాటికి జిల్లా వ్యాప్తంగా దాదాపుగా రూ.53 కోట్లు బకాయిలు ఉన్నాయని తెలిపారు. సకాలంలో బకాయిలు చెల్లింపులు చేయని సంబంధిత శాఖ పై కూలీలు కేసులు పెట్టుకునే అవకాశం చట్టంలో ఉందని, అలాంటప్పుడు కూలీలు ఎందుకు ప్రభుత్వం పై కేసులు పెట్టకూడదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు ? ఆ పరిస్థితి రాక ముందే తక్షణమే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం కొత్త పనులకుగాను 7 రూపాయలు పెంచి ఉపాధి కూలీలు పండగ చేసుకోవాలంటూ.. ప్రభుత్వం ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు, మండుటెండలో పని చేస్తున్న కూలీలకు కనీసం టెంట్ సౌకర్యం కూడా కల్పించలేని నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. గతంలో తట్టా గునపం పార మంచి నీళ్ళు ట్రావిలింగ్ సమ్మర్ ఎలవెన్సులు ఇచ్చేవారని అవి పూర్తిగా కట్ చేసి 7 రూపాయలు పెంచినట్లు ప్రకటించడం అన్యాయమన్నారు. ఉపాధి హామి శాఖకు పవన్ కల్యాణ్ వంటి వ్యక్తులు మంత్రులు గా ఉండి కూలీల కష్టాన్ని అర్థం చేసుకోకపోవడం విచారకరమన్నారు. ఉపాధి హామీ కి లక్ష కోట్లు రూపాయలు ఉన్న బడ్జెట్ ను నరేంద్ర మోడీ ప్రభుత్వం దశలవారీగా రూ.62 వేలు కోట్లు కు తగ్గించుకుంటూ వచ్చిందన్నారు. నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోవడం కూలీలకు ఇచ్చే 307 రూపాయలు కూలి యే మూలకు సరిపోదన్నారు. 9 వారాలు నుండి బకాయిలు నేటికీ చెల్లించకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెటీరియల్ చార్జీలు విపరీతంగా పెంచేసి కూలీల పొట్టగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉపాధి కూలీలు కష్టం పైనే రాష్ట్రం అభివృద్ధి ఉందన్నారు. కూలీలు పనులు చేస్తే కేంద్రం నుండి వచ్చే మేటీరియల్ చార్జిలతో సి సి రోడ్లు పంచాయతీ భవనాలు స్కూల్ ప్రహరీ గోడలు పశువుల షెడ్లు వంటి అనేక అభివృద్ధి పనులు చేస్తున్నారని తెలిపారు. ఉపాధి కూలిలకు పనులు కల్పించడంలో మొదటి స్థానంలో అనకాపల్లి జిల్లా ఉందని జిల్లా కలెక్టరే స్వయాన ప్రకటించారని, మరి పనిచేసిన కూలీలకు కూడా బిల్లుల చెల్లింపుల్లో మొదటి స్థానంలో ఉండాలి కాదా ? అని ప్రశ్నించారు. వెంటనే పెండింగ్ లో ఉన్న బకాయిలు చెల్లించాలని బకాయిలను చెల్లింపులు చేయని ప్రభుత్వంపై ఎందుకు కేసులు పెట్టకూడదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# మనసులో మాట

## మన చరిత్ర అసమగ్రం!



జాతీయోద్యమ స్ఫూర్తి, సాయుధ పోరాట దీప్తుల ఉమ్మడి జ్ఞాపకం నంబూరి పరిపూర్ణ. ఆనాడు దేశభక్తి గీతాలను ఆలపిస్తూ, సామాన్యుల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిలించేందుకు కృషి చేశారు. విద్యార్థి సంఘం నాయకురాలిగా సాయుధ పోరాటంలో పాల్గొని ధీరవనితగా నిలిచారు. సామ్యవాద సిద్ధాంతపు వెలుగుదారుల్లో మొదలైన ఆమె జీవన ప్రస్థానం ఆనాటి చరిత్రకు సాక్ష్యం. 91 ఏళ్ల పరిపూర్ణ తన ఉద్యమ జీవితంనాటి కొన్ని స్మృతులను, మరికొన్ని సంగతులను నవ్యతో పంచుకున్నారు.

"భారతదేశ స్వాతంత్ర్యోద్యమం అనగానే ఇదంతా కాంగ్రెస్ నాయకుల త్యాగఫలం అనుకుంటాం. గాంధీ టోపీ, ఖద్దరు దుస్తులు ధరించిన వారందరినీ జాతీయోద్యమ నాయకులు అనలేం. మహాత్మాగాంధీ సత్యాగ్రహానికి సమాంతరంగా ఖుదీరాంబోస్, భగత్‌సింగ్, నేతాజీ వంటి అసమాన యోధుల సాయుధ మార్గం సాగింది. భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటం నడిచింది. అయితే, జాతీయోద్యమ చరిత్రలో కాంగ్రెస్ పార్టీలోని కొందరు వ్యక్తులకు మినహా మిగతా ఉద్యమ శక్తులకు అంతగా ప్రాధాన్యత లభించలేదు. కనుక మన జాతీయోద్యమ చరిత్ర అసమగ్రం అంటాను. కమ్యూనిస్టులకు చోటులేని స్వాతంత్ర్యోద్యమ చరిత్ర అసంపూర్ణం. వారి త్యాగాలకు తగిన గుర్తింపు లభించలేదనేదే నా ఆవేదన.

చరిత్రకెక్కని నిజాలు...సోషలిస్టు రష్యాను అభిమానించే నెహ్రూ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీపై నిషేధం విధించారు. మనది కూడా సామ్యవాద దేశంగా మారుతుందేమోననే భయమే దీనికి కారణం. అంతేకాదు, గాంధేయవాదులమని చెప్పే కాంగ్రెస్ నాయకులు కొందరు ఆంధ్రా, తెలంగాణ ప్రాంతాల్లో కాన్సన్‌ట్రేషన్ క్యాంపులు పెట్టి మరీ కమ్యూనిస్టులను వేధించారు. ఆంధ్రాలో అయితే ఆనాటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు ఆదేశాలతో మలబారు పోలీసులు, సీఆర్పీఎఫ్ దళాలు కృష్ణా జిల్లాలోని కాటూరు, ఎలమర్రు గ్రామాల్లోని కమ్యూనిస్టు పార్టీ సానుభూతి పరుల ఇళ్లమీద దాడులు చేశారు. ఆడవాళ్లమీద ఆకృత్యాలకు పాల్పడ్డారు. ఇలా కొన్ని వందల మంది అశువులు బాశారు. మరి వారంతా ఉద్యమించిందీ, ప్రాణాలు పోగొట్టుకున్నదీ దేశం కోసమే కదా! స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఆ ప్రాణాలకు విలువ లేదా?

ఆకలియాత్రలు...మా సొంత ఊరు కృష్ణా జిల్లాలోని బొమ్మలూరు. పెరిగింది మాత్రం గన్నవరం తాలూకాలోని బండారిగూడెంలో. మేము ఆరుగురు సంతానం. మా పెద్దన్న శ్రీనివాసరావు, చిన్నన్నయ్య దుర్వాస మహర్షి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలుకు వెళ్ళారు. వారిని చూచి నేనూ చిన్నతనం నుంచి సభలు, సమావేశాల్లో పాల్గొని, దేశభక్తి గీతాలు పాడేదాన్ని. ఒకసారి మా పెద్దన్న నేతృత్వంలో గన్నవరం పరిసర గ్రామాల్లో 'ఆకలియాత్రలు' పేరిట బ్రిటిష్ వారి దోపిడీకి వ్యతిరేకంగా ఇంటింటి ప్రచారం జరిగింది. అప్పుడు ఏడేళ్ల వయసున్న నేనూ అందులో పాల్గొన్నాను.

బాల ప్రహ్లాదుడిగా నటించా...రెండవ ప్రపంచ యుద్ధ సహాయనిధి సేకరణ కోసం మా స్కూల్ టీచర్లు విజయవాడలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అప్పుడు పదేళ్ల వయసున్న నేను 'పాదుకా పట్టాభిషేకం' నాటకంలో భరతుడి పాత్ర పోషించాను. అందులో నా నటన చూసిన మీర్జాపురం జమీందారు 'భక్తప్రహ్లాద' సినిమాలో బాల ప్రహ్లాదుడి పాత్రకు నన్ను ఎంపిక చేశారు. అలా 1941లో వచ్చిన శోభనాచల స్టూడియోస్ 'భక్తప్రహ్లాద' చిత్రంలో వేమూరి గగ్గయ్య, చదలవాడ రాజేశ్వరి లీలావతి, మల్లాది రామకృష్ణ శాస్త్రి వంటి హేమాహేమీలతో నటించాను. ఆ తర్వాత సినిమాల్లో అవకాశం వచ్చినా, చదువుకు దూరం కావడం ఇష్టంలేక వద్దన్నాను.75ఏళ్ల కిందట...1947, ఆగస్టు 15వ తేదీ. పరాయి పాలన పీడ వదిలిందనే ఉత్సాహంతో ఊరూరా సంబరాలు అంబరాన్నంటాయి. భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందనే సంతోషంతో చాలామంది డప్పుల వాద్యాలతో, దేశభక్తి నినాదాలతో ఊరేగింపులు జరిపారు. మిఠాయిలు పంచుకున్నారు. అప్పుడు నేను కాకినాడ పీఆర్ కాలేజీలో ఇంటర్ చదువుతూ... స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థి సంఘంలో చురుగ్గా పనిచేస్తున్నాను. సమకాలీన రాజకీయ పరిస్థితులమీద స్పష్టమైన అవగాహన ఉంది. దేశ విభజనను జీర్ణించుకోలేక నేను ఆ వేడుకల్లో పాల్గొనలేదు.గోదావరి పుష్కరాల్లో దేశభక్తి గీతాలు...ఇది 1944 నాటి మాట... రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఖైదీగా ఉన్న మా అన్నయ్యను చూసేందుకు వెళ్లాం. అదే సమయంలో గోదావరి పుష్కరాలు కావడంతో రాజమండ్రి వీధుల నిండా జనసందోహమే! ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిలించేందుకు ఇదే సరైన సందర్భమని భావించిన తూర్పుగోదావరి జిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకులు ... పుష్కరాల్లో జనం కూడిన ప్రతిచోటా సమావేశాలు నిర్వహించారు.. ఆ వేదికలపై నేను దేశభక్తి గీతాలు పాడేదాన్ని. నెలరోజులు అక్కడే ఉన్నాను.. ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు మహీధర జగన్మోహనరావు చొరవతో నా పాఠశాల విద్య రాజమండ్రిలోనే కొనసాగింది.



# కస్టర్డ్ యాపిల్ ఐస్‌క్రీమ్



కావలసినవి: ఫ్యాట్ తీయని పాలు – అర లీటరు, పాల పొడి – అరకప్పు, క్రీమ్ – 100ఎంఎల్, సీతాఫలాలు – మూడు(మీడియం సైజు), పంచదార పొడి – అరకప్పు.

తయారీ విధానం: పాలను ఒక బౌల్‌లోకి తీసుకుని అందులో పాల పొడి వేసి బాగా కలపాలి. ఉండలు లేకుండా చూడాలి. తరువాత పాలను స్టవ్‌పై పెట్టి మరిగించాలి. పాలు మరుగుతున్న సమయంలో స్టవ్ ఆర్పేసి క్రీమ్ వేయాలి. బాగా కలిపి చల్లారనివ్వాలి. చిన్న బౌల్‌లోకి విత్తనాలు తీసేసి సీతాఫలం గుజ్జు తీసుకోవాలి. ఇప్పుడు ఆ గుజ్జును మిక్సీ జార్‌లో వేసి, పంచదార పొడి, మరిగించిన పాలు వేసి బ్లెండ్ చేసుకోవాలి. తరువాత ఒక జార్‌లో పోసి గాలి పోకుండా మూత పెట్టి ఫ్రిజ్‌లో రెండు గంటలు పెట్టాలి. మళ్లీ రెండోసారి మిక్సీలో వేసి బ్లెండ్ చేసి, తిరిగి జార్‌లో పోసి ఫ్రిజ్‌లో కనీసం 8 గంటల పాటు పెట్టాలి. చివరగా చల్లటి ఐస్‌క్రీమ్ సర్వ్ చేసుకోవాలి.

# మ్యాంగో బేక్డ్ యోగర్ట్





మ్యాంగో బేక్డ్ యోగర్ట్కావలసినవి: కండెన్స్‌డ్ మిల్క్ – 300 ఎంఎల్, హంగ్ కర్డ్ – 100గ్రా, క్రీమ్– 100ఎంఎల్, మామిడి పండ్లు – రెండు, పంచదార – 100గ్రా.

తయారీ విధానం: హంగ్ కర్డ్‌ను చిలకాలి. తరువాత పంచదార పొడిని కలపాలి. ఇప్పుడు కండెన్స్‌డ్ పాలు, కుకింగ్ క్రీమ్ వేసి కలియబెట్టాలి. మామిడి పండును చిన్నచిన్న ముక్కలుగా కట్ చేసి వేయాలి. ఒక ట్రేలో పోయాలి. డబల్ బాయిలర్‌లో పెట్టి ఓవెన్‌లో(120డిగ్రీల సెంటీగ్రేడ్) అరగంటపాటు బేక్ చేయాలి. మామిడి పండు ముక్కలతో గార్నిష్ చేసుకుని చల్లటి మ్యాంగో బేక్డ్ యోగర్ట్‌ను సర్వ్ చేసుకోవాలి.

# ఆయుష్

## గర్భిణిలు వ్యాయామం చేయొచ్చా! నిపుణులు ఏమంటున్నారంటే!



గర్భిణిలు వ్యాయామం చేయొచ్చా! నిపుణులు ఏమంటున్నారంటే!అన్నపూర్ణ మ్యారేజెస్ వరల్డ్ వైడ్‌గా తెలుగు వారు ఎక్కడున్నా అన్ని కులముల వారికి పెళ్లి సంబంధములు కుదర్చడంలో టాప్ పొజిషన్సం౦ఎం 93979 79750గర్భిణులు వ్యాయామాలకు దూరంగా ఉంటూ ఉంటారు. పూర్వం వ్యాయామాలు చేసే అలవాటు ఉన్నవాళ్లు కూడా గర్భంతో వ్యాయామాలు చేయడానికి భయపడుతూ ఉంటారు.. నిజానికి వ్యాయామంతో సుఖ ప్రసవం జరిగే అవకాశాలు మెరుగవుతాయి. అయితే ఎలాంటి వ్యాయామాలు సురక్షితమైనవో వైద్యులను అడిగి తెలుసుకుని, ఆ వ్యాయామాలనే సాధన చేయాలి. వ్యాయామంతో కటి కండరాలు, ఎముకలు దృఢపడతాయి. అంతే కాదు. ప్రసవ సమయంలో, ప్రసవం తర్వాత అవసరానికి మించి బరువు పెరిగే సమస్య తప్పుతుంది. ప్రసవ నొప్పులు కూడా తగ్గుతాయి. ప్రసవం తర్వాత కోలుకునే సమయం కూడా తగ్గుతుంది. కాబట్టి ఎలాంటి ప్రసవసంబంధ, పునరుత్పత్తి వ్యవస్థకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు లేనివారు తేలికపాటి వ్యాయామాలు గర్భిణిగా ఉన్న సమయంలోనూ చేయవచ్చు. ఇలాంటి వ్యాయామాలు చేయకూడదుపొత్తికడుపు మీద ఒత్తిడి పెంచే వ్యాయామాలతో పాటు, పరుగు, గెంతడం లాంటి వ్యాయామాలు చేయకూడదు. ఎంత ఫిట్‌గా ఉన్నవాళ్లైనా సరే వైద్యులను సంప్రతించకుండా ఎలాంటి వ్యాయామాలు చేయకూడదు. జంపింగ్ జాక్స్, స్క్వాట్స్, స్కిప్పింగ్, ఎక్కువ బరువులతో కూడిన వ్యాయామాలకు దూరంగా ఉండాలి. గర్భ దశలో శరీరం ఎన్నో మార్పులకు లోనవుతూ ఉంటుంది. ఒత్తిడిని భరిస్తూ ఉంటుంది. రక్త పరిమాణం పెరగడం, ఫలితంగా రక్తపోటు పెరగడం లాంటి మార్పులూ జరుగుతూ ఉంటాయి. కాబట్టి విపరీతంగా అలసటకు లోను చేసేవి, విపరీతంగా చమటలు పట్టించేవి, ఊపిరి ఆడనంతగా ఒత్తిడికి లోను చేసే వ్యాయామాలకు దూరంగా ఉండాలి. వాకింగ్ఇది గర్భిణులకు సురక్షిత వ్యాయామం. తక్కువ తీవ్రతతో కూడిన ఈ వ్యాయామంతో గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. అయితే వేగం సౌకర్యవంతంగా ఉండేలా చూసుకోవాలి. నడుస్తున్నప్పుడు ఒక వాక్యం పూర్తిగా మాట్లాడలేకపోతున్నారు అంటే, అవసరానికి మించి శరీరాన్ని కష్టపెడుతున్నారు అని అర్థం. కాబట్టి వేగం తగ్గించి, సౌకర్యవంతంగా ఉండే వేగంతోనే నడవాలి. తొమ్మిదవ నెల నిండేవరకూ కూడా నడక కొనసాగించవచ్చు. జాగింగ్ఎంతో అనుభవం ఉన్న జాగర్ అయితేనే గర్భం దాల్చిన తర్వాత కూడా జాగింగ్ చేయవచ్చు. అయితే జాగింగ్ వేగం, దూరం మాత్రం తగ్గించుకోవాలి. శరీరం కుదుపులకు గురయ్యేలా జాగింగ్ చేయకూడదు. అలాగే నెలలు నిండేకొద్దీ శరీరం బరువు పెరుగుతుంది కాబట్టి జాగింగ్ వేగం తగ్గించాలి. జాగింగ్ ఇబ్బందిగా అనిపించినప్పుడు ఆపేసి, నడకతో సరిపెట్టుకోవాలి. ఈతగర్భిణులకు అన్నివిధాలుగా సురక్షితమైన వ్యాయామం ఇది. పెరిగిన శరీర బరువుతో అలసిన శరీరాలు ఈతతో సేద తీరతాయి. శరీరం తేలికైన భావన కలుగుతుంది. గుండె వేగం పెరిగి రక్తప్రసరణ మెరుగవుతుంది. స్వాంతన కూడా దక్కుతుంది. యోగాగర్భం దాల్చినప్పుడు, కండరాలు, లిగమెంట్లు సాగుతాయి. ఈ స్థితికి శరీరం తట్టుకోవాలంటే అందుకు తోడ్పడే యోగాసనాలు వేయాలి. అయితే పూర్వ అనుభవం ఉన్నప్పుడు మాత్రమే అనుభవజ్ఞులైన శిక్షకుల సమక్షంలో యోగాసనాలు సాధన చేయాలి.

వెయిట్ ట్రెనింగ్గర్భిణిగా ఉన్న సమయంలో కండర నిర్మాణానికి వెయిట్ ట్రెనింగ్ చేయవచ్చు. అయితే బరువులను పట్టుకుని వెల్లకిలా పడుకుని చేసే వ్యాయామాలు చేయకూడదు. ఎక్కువ బరువులను ఎత్తే ప్రయత్నం చేయకూడదు. పొత్తికడుపు కండరాల మీద ఒత్తిడి పడే భంగిమల్లో వెయిట్ ట్రెనింగ్ చేయకూడదు. మరీ ముఖ్యంగా నాల్గవ నెల నుంచి తొమ్మిదవ నెల గర్భం సమయంలో బరువులతో కూడిన వ్యాయామాలకు దూరంగా ఉండాలి.

కీళ్ల జాగ్రత్తప్రసవ సమయంలో వ్యాకోచించడానికి అనువుగా గర్భిణిగా ఉన్న సమయంలోనే కీళ్లు కొంత వదులవుతాయి. ఈ సమయంలో కటి ప్రదేశంలోని కీళ్లు వదులుగా మారతాయి. కాబట్టి కటి ప్రదేశంలో బరువు పడే వ్యాయామాలకు దూరంగా ఉండాలి. యోగా, ఈత, నడక, పైలేట్స్ లాంటి వ్యాయామాలకే పరిమితం అవడం మేలు. వీటికి బదులు ఎగిరి దూకడం, గెంతడం లాంటి వ్యాయామాలు చేయకూడదు.

సమతౌల్యం జాగ్రత్తగర్భంతో శరీరం బరువు పెరుగుతుంది కాబట్టి పూర్వంలా శరీరాన్ని బ్యాలెన్స్ చేయడం కష్టం. కాబట్టి వ్యాయామం చేసే సమయంలో శరీర కదలికల మీద ఓ కన్నేసి ఉంచాలి. తొట్రుపడడానికి, అదుపు తప్పడానికి వీలున్న వ్యాయామాలు చేయకూడదు. ఒంటి కాలు ఆసరాతో చేసే వ్యాయామాలు చేయకూడదు.

సైక్లింగ్సాధారణ సైకిల్ తొక్కడం మంచిది కాదు. దీంతో ప్రమాదాలకు ఆస్కారం ఎక్కువ. కాబట్టి స్టేషనరీ సైకిల్ తొక్కవచ్చు. ఇది తక్కువ ప్రభావం చూపించినా సురక్షితమైనది కాబట్టి ఈ సమయంలో దీన్ని ఎంచుకోవడమే ఉత్తమం.

వాటర్ ఏరోబిక్స్5వ నెల నుంచి ప్రసవం ముందు వరకూ నీళ్లలో నడుము వరకూ మునిగి ఉండి చేసే ఏరోబిక్ వ్యాయామాలు మంచివి. కండరాలకు సుతిమెత్తని వ్యాయామం అందించే వాటర్ ఏరోబిక్స్ వల్ల బడలిక, అలసట కూడా తొలుగుతాయి. శరీరం మీద వ్యాయామంతో పడే ఒత్తిడి కూడా తక్కువే! నీళ్లలో మునిగి ఉండడం వల్ల కీళ్ల మీద కూడా ఒత్తిడి తగ్గుతుంది.

# అంతర్యామి

## పిల్లలకు ఏది నేర్పించాలి?





మన సమాజంలో ఎక్కువగా రెండు తరాలకు చెందిన ప్రజలు ఉంటారు. ఒక తరం వారు ఒకలా ఆలోచిస్తే, మరో తరం మరో విధంగా ఆలోచిస్తుంది. తమ మాట అందరూ వినాలని ప్రతి ఒక్కరూ అనుకుంటున్నారు. దీంతో తరాల మధ్య అభిప్రాయబేధాలు నానాటికీ పెరిగిపోతున్నాయి. ఈ ధోరణి ఇంతకుముందు కాలంలోనూ ఉండేది. కానీ ఈ మధ్య మరీ ఎక్కువయింది. తమ పిల్లలకు ఏది నేర్పించాలో తెలియక, బేధాభిప్రాయాలను ఎలా తగ్గించాలో అర్థంకాక తల్లితండ్రులు అయోమయంలో ఉంటున్నారు. కాలక్రమేణా ఎన్నో మార్పులు వస్తూ ఉంటాయి. ఆచారాలూ, సంప్రదాయాలూ మారుతూ ఉంటాయి. మనం పిల్లలకు గౌరవ మర్యాదలు నేర్పిస్తాం. ఎవరైనా ఏదైనా ఇస్తే 'థ్యాంక్స్' చెప్పమంటాం. మంచీ, మర్యాదా తప్పకుండా నేర్పాల్సిందే. కానీ పిల్లలకు అర్థమయ్యేలా చెప్పాలి. అంతేకాని బలవంతంగా ఏదీ బోధించలేం. ప్రపంచంలో ఎన్నో మంచి విషయాలు జరుగుతున్నాయి. పూర్వం నార్వేలో విద్యావిధానం తక్కువ స్థాయిలో ఉండేది. దాన్ని మెరుగుపరచడం కోసం... ముందుగా వాళ్ళు హోంవర్క్ తీసేశారు. ఉదయం బడికి వచ్చే పిల్లలకు చదువు మీద శ్రద్ధ ఉండడం లేదు. తరగతి గదిలో ఉన్నా.. 'ఎప్పుడెప్పుడు బయటకు వెళ్ళి ఆడుకుంటామా?' అనేదే ధ్యాస. ఇది గమనించి... కేవలం రెండు గంటలు మాత్రమే చదువుకు కేటాయించారు. మిగిలిన సమయమంతా ఆడుకోవచ్చు. ఈ మార్పు వల్ల జరిగిందేమిటంటే... పిల్లలు రోజంతా బయట ఆడుకొనేవారు. క్లాసులోకి వచ్చాక... చదువు మీద పూర్తి శ్రద్ధ పెట్టడం మొదలెట్టారు. తద్వారా నార్వేలో విద్యా విధానం ఎంతో పురోగతి సాధించింది. ఒకప్పుడు ఆరో స్థానంలో ఉన్న ఆ దేశం ఇప్పుడు మొదటి స్థానాన్ని చేరుకుంది. మన సమాజం ఈ పద్ధతిని అనుసరించగలుగుతుందా? ఆధునికమైన ఏయే పద్ధతులు సఫలమయ్యాయో, ఏవి అందరికీ ప్రయోజనకరంగా ఉంటాయో... వాటిని అవలంబించడం కోసం మనమంతా ఏకం కావాలి. తద్వారా ఒక నూతన శకానికి నాంది పలకాలి. అందులో ప్రతి ఒక్కరూ సఫలీకృతులు కావాలి. ఈనాటి యువతరాన్ని గమనిస్తే.. ఎంతోమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. బెలూన్‌లో గాలిని అలాగే ఊదుతూ పోతే ఏమవుతుంది? ఏదో ఒక క్షణంలో పేలిపోతుంది. అలాగే పిల్లల్ని 'నువ్వు ఇలా కావాలి, నువ్వు అలా కావాలి' అంటూ పసితనం నుంచే 'సక్సెస్' అనే గాలిని ఊదుతూ పోతే... ఆ మాటలు వారిలో బాగా నాటుకుపోతాయి. కానీ అలా జరగనప్పుడు వాళ్ళు తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఈ వ్యాధి పిల్లలనే కాదు, సమాజాన్నంతటినీ పట్టి పీడిస్తోంది. 'ఆత్మహత్య చేసుకోవడం తప్పు' అని ఏ పిల్లవాడు గ్రహించకపోయినా... సమాజమంతా మేలుకోవాల్సిన సమయం ఆసన్నమైనట్టే. పిల్లలు తమ జీవితానందాన్ని పొందాలి. కానీ వాళ్ళు బాల్యాన్ని కోల్పోతున్నారు. విజయం సాధించాలనే ఈ రోగం అతి భయంకరమైనది.

మీరు అనుకున్నవన్నీ జరిగినంత మాత్రాన సక్సెస్ అయినట్టు కాదు. విజయం మీతోనే ప్రారరంభమవుతుంది. అది ఒక పువ్వు లాంటిది. మొక్కకు నీరు పోస్తే... పువ్వు దానంతట అదే విరబూస్తుంది. చేత్తో బలవంతంగా లాగితే... ఏ పువ్వూ వికసించదు. మీరు ఎంత ప్రయత్నించినా అది జరగని పని. ఆ పుష్పాన్ని తనకుతానుగా వికసించనివ్వండి. నిజానికి విజయం మిమ్మల్ని ఎప్పుడో వరించింది. మీరు ఏనాడైతే తొలి శ్వాస తీసుకున్నారో.. ఆ రోజే మీరు విజయం సాధించారు.


ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక

శనివారం.05.04.2025

# శ్రీ వరహాలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం భూములను కాపాడండి.

## ఎమ్మార్పీఎస్ నాయకులకు స్వామివారి భక్తుల విన్నపం.





REGISTRATION & STAMPS DEPARTMENT
GOVERNMENT OF ANDHRA PRADESH

Help Desk? Dial 14544 | Asking bribe? Dial 14400
Department Login | Vendor Login
Menu

PROHIBITED PROPERTY REPORT

District: PRAKASAM
Mandal: SINGARAYAKONDA
Village : SOMARAJU PALLI-(0856004)

| S. No | Survey No | Extent(Unit) | Village Name | Notification Number | Notification Date | Other Reference | Holder Name |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 605/A | 26.36 | SOMARAJU PALLI-(0856004) | RCNO.M2/9576/2016 | 04-06-2016 | - | SRI VARAHA LAKSHMI NARASIMHASWAMY TEMPLE |

సింగరాయకొండ (పలనాడు జ్యోతి) ఏప్రిల్ 4. ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాత సింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కు సంబంధించిన ఆలయ భూములు అన్యాక్రాంతమగుతున్నప్పటికీ ఎండోమెంట్ బోర్డు శాఖలో పనిచేస్తున్న పలువురు అధికారులు నిర్లక్ష్యం వహించడం వెనక ఆంతర్యం ఏమిటని రాజకీయ విశ్లేషకులు ఆరోపిస్తున్నారు అయితే ప్రధానంగా ప్రకాశం జిల్లా సింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 605/a లో 26 ఎకరాల 35 సెంట్లు విలువైన భూమి స్వామివారి కి సంబంధించిన భూమి కలదు అయితే గత రెండు రోజుల క్రితం పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా కేంద్రమైన ఒంగోలు పట్టణంలో ఉండే ఎండోమెంట్ బోర్డు కమిషనర్ నీ కలిసి 605/a లో 12 సెంట్లు విస్తీర్ణం కలిగిన భూమి అన్యాక్రాంతమవుతుందని ఆ భూమిని సత్వరమే కాపాడాలని దేవాదాయ శాఖ కమిషనర్ కి లిఖితపూర్వకముగా పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అంతవరకు బాగానే ఉంది కానీ ఎమ్మార్పీఎస్ నాయకులు మరో విషయం మర్చిపోయారు 605/a సర్వే నెంబర్లలో 12 సెంట్లు దేవాదాయ శాఖకు సంబంధించిన ఆలయ భూములు మాత్రమే కావని మొత్తం విస్తీర్ణం 24 ఎకరాల 35 సెంట్లు ఉందని ఈ విషయం కూడా గమనించాలని ఎమ్మార్పీఎస్ నాయకులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు కానీ ఆలయ భూములు కాపాడే విధానంలో ప్రత్యేక శ్రద్ధ వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులకు ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు స్వామివారికి అనగా శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సంబంధించిన భూములు కాపాడే విధానంలో ఎంఆర్పీఎస్ నాయకులు పై విషయం కూడా పూర్తిస్థాయిలో తెలుసుకొని స్వామివారికి సంబంధించిన కోట్లాది రూపాయల విలువ కలిగిన భూములను మొత్తం ఈ సర్వే నెంబర్లు లలో మొత్తం విస్తీర్ణం రికార్డ పూర్వముగా బయటకు తీసి దేవాదాయ శాఖ కమిషనర్ కి తిరిగి వినతి పత్రం ద్వారా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి స్వామి వారి ఆలయానికి సంబంధించిన భూమిని కాపాడే విధానంలో ప్రత్యేక శ్రద్ధ వహించి స్వామివారి ఆస్తులను కాపాడగల వారిని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారు కానీ దేవాదాయ శాఖ కమిషనర్ కి ఇచ్చిన అర్జీలో 12 సెంట్లు మాత్రమే పలకరించడం కాదని మిగిలిన భూముల విషయం కూడా రికార్డ పూర్వముగా తీసుకొని తిరిగి ఎండోమెంట్ బోర్డు కమిషనర్ కి ఫిర్యాదు చేసినట్లయితే స్వామి వారి ఆస్తులు కాపాడే వ్యక్తులు అవుతారని ఎమ్మార్పీఎస్ నాయకులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు అదేవిధంగా ఈ సర్వే నెంబర్ లో ఉన్న 26 ఎకరాల 35 సెంట్లు భూములను అన్యాక్రాంతం నుంచి కాపాడి దేవుడికి సంబంధించిన విలువైన భూములను స్వామివారికి అప్పజెప్పేందుకు ఎమ్మార్పీఎస్ నాయకులు శతవిధాల ప్రయత్నాలు చేసి ఎండోమెంట్ బోర్డ్ అధికారులపై ఒత్తిడి తెచ్చి స్వామివారి ఆస్తులు కాపాడే విధంగా చర్యలు తీసుకుంటారని ఎమ్మార్పీఎస్ నాయకులకు ప్రజలు స్వామి వారి భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి స్వామి వారి భూములు కాపాడవలసిన నైతిక బాధ్యత ఎమ్మార్పీఎస్ నాయకులపై ఆధారపడి ఉందని శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి భక్తులు కోరుకుంటున్నారు అదేవిధంగా వీరు నిన్న ఎండోమెంట్ కమిషనర్ కి ఇచ్చిన వినతి పత్రములో కేవలం 12 సెంట్లు మాత్రమే పొందుపరిచారని ఈ విషయం గమనించగలరని కోరుకుంటున్నారు ప్రజలు 605 బార్ లో 26 ఎకరాల 35 సెంట్లు భూమి పైన తెలిపిన సర్వే నెంబర్లలో శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి భూమి కలదు. ఈ భూమి విలువ సుమారు కొన్ని కోట్ల రూపాయల విలువ కలిగిన ఆస్తులు స్వామి వారికి సంబంధించినవి కాబట్టి ఎమ్మార్పీఎస్ నాయకులు పై విషయంపై కాస్త పెద్ద మనసుతో ఆలోచించి శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి భూములు ఇదే సర్వే నెంబర్లలో మొత్తం విస్తీర్ణం తిరిగి వినతి పత్రంలో పొందుపరిచి ప్రకాశం జిల్లా ఒంగోలు ఎండోమెంట్ బోర్డ్ కమిషనర్ కి వినతిపత్రం ద్వారా ఇచ్చి స్వామి వారి ఆస్తులు కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని స్వామి వారి భక్తులు ఎంఆర్పీఎస్ నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నారు ఏది ఏమైనప్పటికీ ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి భూములు సంబంధిత అధికారులపై ఒత్తిడి తెచ్చి కాపాడగల వారిని ప్రజలు కోరుకుంటున్నారు


# అనధికార లేఔట్ల చర్యలపై పై 14 మండలాల సెక్రటరీలకు శిక్షణ




అమలాపురం పలనాడు జ్యోతి ఏప్రియల్ 4: అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో ఉన్న 14 మండలములలోని 231 గ్రామ పంచాయతీ సెక్రటరీలకు అనధికార లే అవుట్ల పై కఠిన చర్యలు తీసుకొను విధానము,భవన నిర్మాణ అనుమతులలో పాటించవలసిన నియమ నిబంధనలకు సంబంధించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భముగా వైస్-చైర్ పర్సన్, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ జాయింటు కలక్టర్ నిశాంతి. టి. మాట్లాడుతూ అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ లలోను ఆన్ లైన్ లో మాత్రమె భవన నిర్మాణ అనుమతులు ఇవ్వవలసి ఉంటుందని, అనుమతులు లేని భవన నిర్మాణములు మరియు అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారి అనుమతులు లేకుండా వేస్తున్న అనధికార లే-అవుట్లు అన్నిటి పైన కఠిన చర్యలు తీసుకొని అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ మరియు గ్రామముల ప్రణాళికా బద్ధమైన అభివృద్ధికి కృషి చేయాలని పంచాయతీ సెక్రటరీలకు సూచించారు. మరియు ప్రభుత్వ అనుమతి పొందిన లే అవుట్ల ప్లాట్లు కొనుగోలు చేస్తే, సదరు ప్లాట్ల లో రోడ్లు, కాలువలు, వీధి దీపాలు, పార్కులు ఏర్పాట్లు, మొదలగు అన్ని మౌలిక సదుపాయాలు ఉంటాయని, సదరు లే అవుట్ల లో ప్లాట్లు కొనుగోలు చేయడం వలన ప్రజలకు అన్ని సదుపాయాలు అందు బాటు లో ఉంటాయని వారికి మేలు జరుగుతుందని తెలియ జేశారు.పంచాయితీ సెక్రటరీలకు వారి పరిదిలోలేని భవన నిర్మాణ అనుమతులు, లే-అవుట్ల అనుమతులు ఇవ్వరాదని అట్లు చేసిన వారిపై క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అల్లాడ స్వామి నాయుడు , అమలాపురం అర్బన్ డెవెలప్ మెంట్ అథారిటీ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలాపురం పట్టణానికి మాస్టర్ ప్లాను ఆమోదించిందని, పట్టణాన్ని ప్రణాళికా బద్దంగా అభివృద్ధి చేయ దానికి మార్గం సుగమం అయిందని తెలియ జేశారు. అముడాకి రావల్సిన నిధులు అన్నీ చేకూరితే ఆ నిధులను తిరిగి పార్కులు, సుందరీ కరణ పనులు, వాకింగ్ ట్రాక్స్ మొదలగు అభివృద్ధి కార్య క్రమాలు చేపట్ట దానికి వీలు కలుగు తుంది అని తెలియ జేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈ వ్యవస్త లో శాశ్వతం గా ఉంటారని కావున ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి నిబంధన లకు అను గుణంగా పని చేయాలని తెలియ జేశారు. ఈ కార్య క్రమంలో డిస్ట్రిక్ట్ పంచాయితీ అధికారి డి.శాంత లక్ష్మీ ప్రసంగిస్తూ ప్రతి ఒక పంచాయితీ కార్యదర్శి కచ్చితం గా నిబంధనల ప్రకారం పని చెయ్యాలని , తప్పులు చేసి, క్రమ శిక్షణా చర్యలు తీసుకొనే పని కల్పించ వద్దని కోరారు.శిక్షణ కార్యక్రమంలో అమ్ముడ ప్లానింగ్ అధికారి సత్యమూర్తి ద్వారా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమమునకు 231పంచాయితీ లకు సంబంధించిన పంచాయితీ సెక్రటరీ లు, జిల్లా పంచాయతీ అధికారి డి.శాంత లక్ష్మి, ఏవో వి ఎస్ చిట్టి బాబు, ఏ పీ ఓ పి ఉమా మహేశ్వర రావు తదితరులు హాజరైనారు.

ఈ శిక్షణా కార్యక్రమం శ్రీ అల్లాడ స్వామి నాయుడు చైర్ పర్సన్ అమూడ,కలెక్టర్, ఆడిషనల్ జిల్లా మెజిస్ట్రేట్ ,వైస్-చైర్ పర్సన్, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారి నేతృత్వం లో నిర్వహించడం జరిగిందని,వైస్-చైర్ పర్సన్ అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# రుహాని టాలెంట్ గుర్తించాల్సిందే..!



చి.ల.సౌ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ రుహాని శర్మ. ఆ సినిమాలో స్ట్రాంగ్ ఉమెన్ గా రుహాని నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఒక్క మూవీతోనే యూత్ లో రుహానికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక ఆ తర్వాత రుహాని హిట్ సినిమాలో కూడ నటించింది. శైలేశ్ డైరక్షన్ లో విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన హిట్ మూవీ కూడా అమ్మడి ఖాతాలో మరో హిట్ పడేలా చేసింది. ఆ తర్వాత డర్టీ హరి నూటొక్క జిల్లాల అందగాడు సినిమాల్లో కూడా నటించింది ఈ భామ. ఇక్కడే కాకుండా బాలీవుడ్ లో మ్యూజిక్ వీడియోలో కూడా రుహాని అదరగొట్టేసింది. ప్రస్తుతం ఆగ్రా మీట్ క్యూట్ సినిమాల్లో నటిస్తున్న రుహాని శర్మ గ్లామర్ షో చేయడంలో మాత్రం వెనకడుగు వెయట్లేదు. అమ్మడు చేస్తున్న ఈ షోకి రోజు రోజుకి తన ఫాలోవర్స్ పెరుగుతూ వస్తున్నారు. స్కిన్ షోలో నావెల్టీని జోడీస్తూ రుహాని చేస్తున్న ఫోటో షూట్ కి ప్రత్యేక ఆకర్షణ అవుతున్నారు నెటిజెన్లు. అంతేకాదు లేటెస్ట్ గా ఓ సాంగ్ కి డ్యాన్స్ చేస్తూ వీడియో చేసింది అమ్మడు. ఆ వీడియోని తన ఇన్ స్టా రీల్స్ లో షేర్ చేసింది. ఛాన్స్ దొరికితే ఎలాగోలా ప్రేక్షకులను మెప్పించాలని చూస్తున్న రుహాని శర్మ ప్రయత్నాలు వర్క్ అవుట్ అవుతున్నాయని చెప్పొచ్చు. అందం అభినయం రెండు కలగలిపి ఉన్న రుహానికి ఇంకా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదని చెప్పొచ్చు. తనకి ఇచ్చిన పాత్రలో మెప్పిస్తూ వస్తున్న రుహాని శర్మ స్టార్ సినిమా ఛాన్సుల కోసం ఎదురుచూస్తుంది. లేటెస్ట్ ఇన్ స్టా రీల్స్ తో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన రుహాని శర్మ.

# ఈ వెయిటింగ్ దేనికోసం అమ్మడు..?





రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మెప్పించిన బ్యూటీ మృణాల్ ఠాకూర్ అంతకుముందు బాలీవుడ్ సీరియల్స్ తో పాటు సినిమాలు కూడా చేసినా రాని క్రేజ్ అమ్మడికి సీతారామం తో వచ్చింది. సినిమాలో సీతామహాలక్ష్మి, నూర్జహాన్ పాత్రల్లో మృణాల్ అదరగొట్టేసింది. టాలీవుడ్ కి మరో స్టార్ హీరోయిన్ వచ్చిందని అందరు ఫిక్స్ అయ్యారు. సీతారామం తర్వాత నానితో హాయ్ నాన్న సినిమా చేసింది అమ్మడు. ఆ సినిమాలో కూడా తన నటనతో ఇంప్రెస్ చేసింది. రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సూపర్ ఛాన్స్ కొట్టేసిన శివానీ కానీ విజయ్ దేవరకొండతో చేసిన ఫ్యామిలీ స్టార్ సినిమా డిజప్పాయింట్ చేసింది. ఆ సినిమా హిట్ అయితే పరిస్థితి ఎలా ఉండేదో కానీ ఆ సినిమా ఫ్లాప్ అవ్వడం వల్ల మృణాల్ కెరీర్ రిస్క్ లో పడింది. రెండు హిట్లు పడినప్పుడు కాదు ఒక్క ఫ్లాప్ పడగానే బ్యాడ్ లక్ వెంటాడుతుంది. అందుకే తెలుగులో అమ్మడికి చేతిదాకా వచ్చిన సినిమాలు చేజారిపోయాయి. పోనీ బాలీవుడ్ లో ఏమైనా వరుస ఆఫర్లు ఉన్నాయా అంటే అక్కడ అరకొర అవకాశాలే తప్ప పెద్దగా ఛాన్స్ లు రావట్లేదు. ఐతే తెలుగులో కొన్ని ఆఫర్లు వస్తున్నా కూడా మృణాల్ వాటిని వెయిటింగ్ లో పెట్టినట్టు తెలుస్తుంది. మరి కెరీర్ అటు ఇటుగా ఉన్నప్పుడు కూడా ఈ వెయిటింగ్ లు గట్రా దేనికన్నది అర్థం కావట్లేదు. ఐతే ఒక ఆఫర్ కి ఓకే చెప్పాక దానికంటే బెటర్ ఆఫర్ వస్తే కష్టం కదా అని మృణాల్ భావిస్తుంది. ఐతే అలా వెయిట్ చేస్తూ ఆఫర్లను హోల్డ్ లో పెడుతూ వస్తే ఇక ఉన్న ఆ ఒక్క ఛాన్స్ కూడా చేజారే అవకాశం ఉంటుంది. కథల విషయంలో నచ్చక వెయిట్ చేయడం మంచి విధానమే కానీ మరీ మృణాల్ ఠాకూర్ ఇలా రెండు హిట్లు ఒక ఫ్లాప్ పడగానే డీలా పడిపోవడం ఆమె ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజ్ చేస్తుంది. మృణాల్ మళ్లీ తిరిగి తెలుగులో వరుస సినిమాలు చేయాలని ఆమె ఫాలోవర్స్ కోరుతున్నారు. ఐతే సినిమాల పరంగా దూరంగా ఉంటున్నా అమ్మడు ఫోటో షూట్స్ తో ఆడియన్స్ కు రెగ్యులర్ గా టచ్ లోనే ఉంటుంది. తప్పకుండా మృణాల్ కి మళ్లీ మంచి అవకాశాలు రావాలని ఆమె ని ఇష్టపడే ఆడియన్స్ కోరుతున్నారు.

# అమ్మకు అచ్చు గుద్దిన అందం హీరోయిన్గా!



కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. రాధ కుమార్తెలిద్దరు కార్తీక, తులసి ఇద్దరు ఎంట్రీ ఇచ్చారు. కానీ ఇండస్ట్రీలో వాళ్లు సక్సెస్ కాలేదు. కొన్ని సినిమాలు చేసి వెనుదిరిగారు. అలాగే యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య కూడా లాంచ్ అయింది. కానీ ఆమె కూడా నిలదొక్కుకోలేకపోయింది. వివాహం చేసుకుని ఓఇంటిదైంది. కార్తిక కూడా పెళ్లి చేసుకుని స్థిరపడింది. ఇలా కెలికితే కొంత మంది భామల పేర్లు తెరపైకి వస్తాయి. అయితే ఇప్పుడా సెంటిమెంట్ ని బ్రేక్ చేస్తూ ముందకు సాగాల్సిన బాధ్యత ఈ నయ వారసురాళ్లపై ఉంది. సుందర్ .సి-ఖుష్బూలకు ఇద్దరు అందమైన కుమార్తెలు అవంతిక, ఆనందిత ఉన్నారు. అవంతిక అయితే అచ్చంగా అమ్మనే పోలి ఉంటుంది. ఖుష్బూ నోట్లో నుంచి ఊడిపడినట్లే ఉంటుంది. ఇటీవలే ఇద్దరు చదువులు కూడా పూర్తి చేసారు. ఈ నేపథ్యంలో అవంతిక మ్యాకప్ వేసుకోవడానికి రెడీ అవుతోంది. తాజాగా అమ్మడు ఓ ఫోటోషూట్ లో పాల్గొంది. బ్రౌన్ కలర్ బ్లౌజ్ పై షర్ట్ ధరించి నేలపై కూర్చుని కెమారాకి వివిధ భంగిమల్లో ఫోజులిచ్చింది. కవ్వించే కిల్లర్ లుక్ లో కట్టిపడేసింది. అమ్మడి ఎదపై సొగసైన టాటూ తో వావ్ అనిపించింది.



## అన్వేషి జైన్ హాట్ ఇన్ వైట్

Printed, Published and Owned by Ramisetty srinivasarao, Rajupalem po and MD Guntur district,phone 8555001028,printed at Sri Kanaka Bhargav Off-Set Printters, Main Road, Anjaneya Colony, Reddypalem, Guntur-522009 {A.P)